# మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 112 | 18 బుధవారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం









# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం


- కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి
- దాడిలో 400 మంది మృత్యువాత
- మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం
- దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం

**కాబూల్,మార్చి17నేషనలిస్ట్ వాయిస్**

అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.

మిగతా 2 లో

# మీ సాయం మాకక్కర లేదు



### అమెరికా చాలా శక్తివంతమైన దేశం
### హార్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం
### మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక

**వాషింగ్టన్,మార్చి17 నేషనలిస్ట్ వాయిస్**

హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది.

మిగతా 2 లో

## కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

- గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు
- ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి



**హైదరాబాద్,మార్చి17నేషనలిస్ట్ వాయిస్**

గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు.

మిగతా 2 లో

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

- అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం
- జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,మార్చి17నేషనలిస్ట్ వాయిస్**

కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే బీఆర్ఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఎంవోయూ, పెట్టుబడులపై ఆయన వివరణ ఇచ్చారు. సిఎం పదేపదే ఢిల్లీకి వెళుతున్నారని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు. కేంద్రంతో కొట్లాడి అయినా నిధులు తెచ్చి, రాష్ట్రాన్ని బాగు చేస్తామని అన్నారు. ప్రధాన మంత్రిని కలవడంలో తప్పేముందని అన్నారు.

మిగతా 2 లో

## ఫిరాయింపులపై కెటిఆర్ ప్రస్తావన



- తీర్పు చదవకుండా వ్యాఖ్యలు సరికాదన్న స్పీకర్
- స్పీకర్‌ను తప్పపడతారా అంటూ పొంగులేటి ఫైర్

**హైదరాబాద్,మార్చి17నేషనలిస్ట్ వాయిస్**

పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య మాటల యుద్ధం సాగింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై స్పీకర్ తీర్పును కేటీఆర్ ప్రస్తావించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం కాంగ్రెస్ బీ ఫామ్ పై ఎంపీగా పోటీ చేశారని అన్నారు. దానం పార్టీ మారినట్లు ఆధారలు లేవని స్పీకర్ తీర్పు చెప్పడాన్ని తప్పుబట్టారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన స్పీకర్.. కేటీఆర్ జడ్జిమెంట్ మొత్తం చదవకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.

మిగతా 2 లో

## దత్తత తీసుకున్నా.. 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

- పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే
- పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం
- ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ,మార్చి17 నేషనలిస్ట్ వాయిస్**

ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది.

మిగతా 2 లో



## ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

### పెండింగ్ డీఏల విషయంలో జాప్యమెందుకు
### ఉద్యోగుల గడ్డు పరిస్థితులను పట్టించుకోని సర్కార్
### అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కెటిఆర్

**హైదరాబాద్,మార్చి17 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు , పెండింగ్ డీఏల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆయన ఎండగట్టారు.

మిగతా 2 లో

# అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

మొదటిపేజీ తరువాయి

కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని అఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఎ÷-గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ఆఎ÷-గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఎ÷-గాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు. కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని ఆఎ÷-గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

మొదటిపేజీ తరువాయి

# దత్తత తీసుకున్నా..
## 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్-2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులకు 12 వారాల మాతృత్వ సెలవులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది.

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా
# ఢిల్లీ వెళతాం

మొదటిపేజీ తరువాయి

గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధానమంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసా÷-లంల్గ÷నా ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆర్ఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఎ÷-లాప్ అయింది బీఆర్ఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఫిరాయింపులపై కెటిఆర్ ప్రస్తావన

తనపై విమర్శలు చేసిన ప్రతీ సారి మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఉన్నత పదవిలో ఉన్న తనను అవమానించడం కరెక్ట్ కాదన్నారు. పార్టీ ఫిరాయింపులపై జడ్జిమెంట్ కాపీ పూర్తిగా చదివి మాట్లాడాలని కేటీఆర్ కు సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. జడ్జి స్థానంలో ఉన్న స్పీకర్ నే ప్రశ్నించడం కరెక్ట్ కాదన్నారు. బీఆర్ఎస్ నిజాయితీగా ఉంటే ఎందుకు ఎన్నికల్లో ఓడిపోతుందని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని ఫైర్ అయ్యారు. అధికారంలో ఉన్నపుడు ఒకలా..ప్రతిపక్షంలో ఉన్నపుడు మరో విధంగా మాట్లాడటం కేటీఆర్ కే చెల్లుతుందన్నారు. కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా కౌంటర్ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్టీ ఫిరాయింపుల గురించి మీ నాన్నను అడగాలంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసిన విధానాన్ని అడిగి తెలుసుకోవాలని సూచించారు.

మొదటిపేజీ తరువాయి

# ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీ వేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం ఉద్యోగ వర్గాలను వంచించడమేనని ఆయన విమర్శించారు. పీఆర్సీ గడువు ముగిసి 27 నెలలు కావస్తున్నా ఇంకా పత్తా లేదని, అలాగే 5 డీఏలు బాకీ ఉండటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. కేవలం సర్వీసులో ఉన్న ఉద్యోగులే కాకుండా, రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి రాష్ట్రంలో అత్యంత దయనీయంగా మారిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేసిన తర్వాత రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందక, ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు సుమారు 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి పలు ఉదాహరణలను ప్రస్తావిస్తూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బులు లేక, తమకు రావాల్సిన సొంత సొమ్ము కోసం ఎదురుచూస్తూ ప్రాణాలు వదిలిన ఘటనలు కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. 60 లక్షల రూపాయల వరకు బెనిఫిట్స్ రావాల్సిన ఇన్స్పెక్టర్లు, హెడ్ మాస్టర్లు అప్పుల ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన విమర్శించారు. మరోవైపు నిరుద్యోగుల విషయంలోనూ ప్రభుత్వం మాట తప్పిందని కేటీఆర్ మండిపడ్డారు. గత ఏడాది జూన్ 2న ప్రారంభిస్తామన్న 'రాజీవ్ యువ వికాసం' పథకం ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని ఎద్దేవా చేశారు.

# నాలాను కబ్జాచేసి అక్రమ నిర్మాణం

## రికార్డుల్లో పదిలంగా ఉన్న నాలా భూమి అన్యాక్రాంతమయింది

**రంగారెడ్డి జిల్లా, బడంగ్పేట్( నేషనలిస్ట్ వాయిస్ )**

వివరాల్లోకి వెళితే బడంగ్పేట్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలోని సర్వేనెంబర్ 57, 60 లలో ముందున్న డ్రైనేజీ నాలను పూడ్చిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంతకుముందు మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన నాలనుపూడ్చి.... నాగేష్ అనే వ్యక్తి ప్రస్తుతం నాలా ఉన్న స్థలం నుండి పక్కనుండి సొంత ఖర్చులతో సిమెంట్ గూనలు వేసి డ్రైనేజ్ ఏర్పాటు చేసి నాలాలోకి కలిపి నిర్మాణం చేపట్టారు. సర్వే నెంబర్ 60 లో సరోజ అనే మహిళ యొక్క ప్లాట్ కు ముందు నాలాపై నుండి దారి ఉండగా ప్రస్తుతం మొత్తం కబ్జా చేసి నిర్మాణం ప్రారంభించారు. అదేమని సదరు మహిళ కబ్జాచేసిన నాగేష్ అనే వ్యక్తి వద్దకు పెద్ద మనుషులను తీసుకుని వెళ్లి అడుగగా నేను ఎవరి భూమి కబ్జా చేయలేదు ఏనాలను నేను పూడ్చలేదని, అనవసరంగా నాపై అబాండం మోపుతున్నావ ని సరోజ అనే మహిళను ఇష్టం వచ్చినట్లుగా బూతులు తిడుతూ నీ దిక్కున్న చోట చెప్పుకో ఎక్కువగా మాట్లాడితే నిన్ను చంపేస్తాను అని భయ భ్రాంతులకు గురి చేస్తున్నాడు. నాగేష్ వల్ల ప్రాణ భయం ఉన్నందున స్థానిక పోలీస్టేషన్,జిహెచ్ఎంసి కార్యాలయంలో ఫిర్యాదు చేశానని ఆమె తెలిపారు. మంగళవారం నాడు ఫిర్యాదుతో ప్లాట్ వద్దకు ఎస్సై సత్యనారాయణ రెడ్డి వచ్చి విచారించగా నాగేష్ యొక్క ప్లాట్ పత్రాలు చూపించకపోగా నేను విజిలెన్స్ ఆఫీసరనని ఒక పోలీస్ ఆఫీసర్ ముందే భుఖాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, పూర్వాపరాలు పరిశీలించి సంబంధిత అధికారులు నాకు న్యాయం చేయాలని సరోజ కోరారు.



మొదటిపేజీ తరువాయి

# మీ సాయం మాకక్కర లేదు

అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

## కెటిఆర్ విమర్శలను
# తిప్పికొట్టిన మంత్రులు

తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# యాసంగి సీజన్‌కు రైతు భరోసా సాయం

## - చివరి నమోదు తేదీ మార్చి 25 వ్యవసాయ అధికారి నర్సయ్య వెల్లడి



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని రైతులకు సాగు ఖర్చుల భారం తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం “రైతు భరోసా” పథకం ద్వారా యాసంగి సీజన్‌కు ఎకరానికి రూ.6,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పథకం ద్వారా రైతులు పంటల సాగుకు అవసరమైన పెట్టుబడిని సమకూర్చుకోవచ్చు.ఫిబ్రవరి 28, 2026 వరకు కొత్తగా పట్టా పాస్‌బుక్కులు పొందిన రైతులు, అలాగే ఇప్పటివరకు రైతు భరోసా సాయం పొందని అర్హులైన రైతులు తమ పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌తో పాటు దరఖాస్తు పత్రాలను తీసుకుని సిరికొండ మండలంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులను ఏ,ఈ,ఓ లను సంప్రదించాల్సి ఉంటుంది.రైతు భరోసా నమోదు గడువు మార్చి 25, 2026తో ముగియనున్న నేపథ్యంలో అర్హులైన రైతులు ఆలస్యం చేయకుండా నమోదు చేసుకొని ప్రభుత్వ సాయాన్ని పొందాలని వ్యవసాయ శాఖ అధికారి నర్సయ్య తెలిపారు.

# తైబజార్ వేలంలో భారీ స్పందన

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం తైబజార్ వేలాన్ని సర్పంచ్ సాయిచరణ్ సమక్షంలో నిర్వహించారు. గ్రామపంచాయతీకి ఆదాయం పెంచే లక్ష్యంతో నిర్వహించిన ఈ వేలానికి మంచి స్పందన లభించి పలువురు బిడ్డర్లు పోటీగా పాల్గొన్నారు. చివరికి హమాలి భూమన్న అత్యధికంగా రూ.6,03,200 ధరకు తైబజార్ హక్కులను పొందారు. ఈ వేలంపాటను గ్రామ పంచాయతీ అధికారులు, వీడీసీ సభ్యులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా పూర్తి చేశారు. సర్పంచ్ సాయిచరణ్ మాట్లాడుతూ, ఇలాంటి వేలాల ద్వారా గ్రామానికి అవసరమైన నిధులు సమకూరుతాయని, వాటితో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.



# ఆగని వడ్డీ వ్యాపారుల దందా

## మండలంలో పెరుగుతున్న అప్పుల భారలు

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో వడ్డీ వ్యాపారుల దందా రోజురోజుకు విస్తరిస్తూ ప్రజలను ఆర్థికంగా కుదేలు చేస్తోంది. అత్యవసర అవసరాల కోసం అప్పు తీసుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు అధిక వడ్డీల భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. నెలకు 5 నుండి 10 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నారని బాధితులు అంటున్నారు. అప్పు తీర్చలేకపోతే వడ్డీ మీద వడ్డీ వేస్తూ అప్పుదారులను మరింత కష్టాల్లోకి నెట్టేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మండలంలో అత్యవసర వైద్యం, పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు వంటి అవసరాల కోసం చాలా మంది బ్యాంకులను ఆశ్రయించినా, సరైన సమయంలో రుణాలు అందకపోవడంతో చివరికి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని కొంతమంది వడ్డీ వ్యాపారులు దుర్వినియోగం చేస్తూ అధిక వడ్డీలతో డబ్బులు ఇస్తున్నారని స్థానికులు అంటున్నారు. అప్పు తీసుకున్న వారికి తిరిగి చెల్లించడంలో ఆలస్యం అయితే ఒత్తిడి పెంచడం, ఇంటి వద్దకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేయడం, కొన్నిసార్లు అవమానకరంగా ప్రవర్తించడం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా కొందరు కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయని
మండలంలో వడ్డీ వ్యాపారం నియంత్రణ లేకుండా సాగుతుండటంపై ప్రజలు ఆందోళన




వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ వడ్డీ వ్యాపారులను అరికట్టాలని స్థానిక ప్రజలు అంటున్నారు.

# అక్రమ కలప పై ఉక్కు పాదం

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పందిమడుగు బీట్ పరిధిలో అటవీ శాఖ అధికారులు అక్రమంగా టేకు దుంగలను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు చీమనుపల్లి గ్రామ సమీపంలో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అనుమతి పత్రాలు లేకుండా టేకు కలప రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. తనిఖీలో 18 టేకు దుంగలను స్వాధీనం చేసుకుని ట్రాక్టర్‌ను సీజ్ చేసి, భద్రత కోసం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై బన్నాజీ, బి. తిరుపాల్‌పై అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో ఎఫ్ఆర్ఓ కె. నర్సింగరావు, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ, ఎఫ్ఎస్ఓ కృష్ణ గీతతో పాటు సిబ్బంది సరిత, హర్ష, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# గుండాల మండలంలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష

## రెండు రోజుల్లో మార్పు లేకపోతే గుర్తింపు రద్దు ఏకలవ్య పాఠశాల ఏజెన్సీకి కలెక్టర్ హెచ్చరిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 17.**

గుండాల మండలంలో ప్రభుత్వ సేవల నాణ్యతను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విద్య, వైద్యం, పశు సంవర్ధక మరియు పరిపాలన రంగాలకు సంబంధించిన పలు సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సమయానికి నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. గుండాల మండలం ముతాపురం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, కంప్యూటర్ ల్యాబ్ తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాలు సరఫరా, పరీక్షల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో పాఠశాలలో పరిశుభ్రత లోపాలు, కిచెన్ షెడ్‌లో అస్వచ్ఛత, వంట ప్రాంగణంలో నిర్లక్ష్య నిర్వహణ, సిబ్బంది కొరత, కంప్యూటర్ ల్యాబ్‌లో దుమ్ము పేరుకుపోవడం, మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం వంటి అంశాలను గమనించి కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "రెండు రోజుల్లో పాఠశాలలో ఉన్న అన్ని లోపాలను పూర్తిగా సరిచేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ గుర్తింపును రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే చర్యలు తీసుకుంటాం" అని కఠినంగా హెచ్చరించారు. ఉదయం వండిన ఆహారాన్ని సాయంత్రం వరకు నిల్వ ఉంచకుండా, ప్రతి భోజనం తాజాగానే వండించి నాణ్యతతో అందించాలని స్పష్టం చేశారు. అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి వారు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రధానంగా వచ్చే కేసులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలిస్తున్న ఆసుపత్రులపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల గది, ఇంజెక్షన్ రూమ్, స్టోర్ రూమ్, రక్త పరీక్షల గది తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను సమగ్రంగా తనిఖీ చేశారు. డెంగ్యూ పరీక్ష కిట్ల లభ్యతపై విచారించి, అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. మందుల పంపిణీ గదిలో సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, కారణాలను ప్రశ్నించారు. మందుల నిల్వ గదిని పరిశీలించి గడువు తేదీలను తనిఖీ చేశారు. మందుల నిల్వ గదిలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయం కల్పించడం తో పాటు ఫార్మసిస్ట్‌ను నియమించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. అత్యవసర సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి" అని తెలిపారు. గుండాల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా నిర్దిష్ట గడువులో కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల



పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ రెండు సంవత్సరాలుగా పనిచేయకపోవడాన్ని గమనించి, ఇప్పటికే మంజూరైన కొత్త ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. వంటకు మినరల్ వాటర్ వినియోగించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలపై వివరాలు తెలుసుకుని, హిందీ పరీక్షకు శుభాకాంక్షలు తెలియజేశారు. డైనింగ్ హాల్ మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించి త్వరలోనే అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల నిల్వలు, రికార్డులు, సిబ్బంది హాజరు, పశువులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై సమీక్షించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలు పశువులపై ఆధారపడి జీవిస్తున్నందున, పశువులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, టీకాలు సమయానికి వేయించడం, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక సేవలను బలోపేతం చేసి పశుపాలకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటిస్తూ పశువుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ ఖాసీమ్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంపీడీవో బాలరాజు, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నితిన్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సుధీర్, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణ సంధ్య, బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 25 లక్షల విలువచేసే గంజాయి పట్టివేత

**నేషనలిస్ట్ వాయిస్రామన్నపేట మండలం మార్చి 17**

ఉమ్మడి నల్గొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎ. శ్రీనివాస్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్అధికారి ఎం. విష్ణు మూర్తి ఆదేశాల మేరకు ఆర్. బాళోజి నాయక్ ఎస్ఎహెచ్ఓ రామన్నపేట, మరియు కె. రవిచంద్ర రెడ్డి ఎస్ఎహెచ్ఓ మోత్కూర్, ఆధ్వర్యంలో మంగళవారం పంతంగి టోల్గేట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక ఆటో ను ఆపి తనిఖీ చేయగా దానిలో 60.685 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ఏ1) గంగా బాయ్ పాండు రంగ్ చౌహన్ మహారాష్ట్ర, ఏ2) కమల్ అర్జున్ మోహితే మహారాష్ట్ర, ఏ3) విజయ్ ఆసరం గోరపడే మహారాష్ట్ర, ఏ4) వల్లపు దాసు వేణు కుమార్ నల్గొండ అను వ్యక్తులు ఒడిశా రాష్టం లోని భరంపూర్ నుండి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర కి తరలిస్తూ పట్టుబడినాడు. తదుపరి విచారణ నిమిత్తం సుమారు 25 లక్షల రూపాయల విలువచేసే గంజాయిని,ఆటోను , రెండు సెల్ ఫోన్లను ,ముద్దాయిలను రామన్నపేట ఎక్సైజ్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ తనిఖీలలో ఎస్ లు ఎన్. శంకర్, బి. శివ కృష్ణ, పి. సత్యనారాయణ కానిస్టేబుల్స్ తిరుమలేష్, రావోజీ, అనిల్, కృష్ణ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, వెంకట్, రహమాన్, రమేష్ రెడ్డి , సోనీ, స్వప్న లు పాల్గొన్నారు.



# అనారోగ్య బాధితులకు అండగా ఎమ్మెల్యే జారె సీఎంర్ఫ్ దరఖాస్తుల సమర్పణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లానేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 17.**

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ ముందుండే గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజల తరఫున 65 ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా బాధితులకు త్వరితగతిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల తన కట్టుబాటును మరోసారి చాటుతూ, అవసరమైన ప్రతి సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.




# సుల్తానాబాద్ లో హోటళ్లపై దాడులు గ్యాస్ సిలిండర్లు సీజ్!!

**సుల్తానాబాద్ మార్చి-17 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో పలు హోటళ్లపై ఫౌర సరఫరాల శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేయగా గృహ గ్యాస్ సిలిండర్లు, వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఎనిమిది సిలిండర్ లను సీజ్ చేసి, ఐదు హోటళ్ల నిర్వాహకులపై కేసులు నమోదు నమోదు చేశారు. ఈ తనిఖీలలో సివిల్ సప్లై డిటిఓ మహేష్, డిడిఓ రవీందర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, ఏ ఎస్సై లచ్చిరెడ్డి పాల్గొన్నారు..



# సంపాదకీయం

## సమాజానికి చీడలా డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌషిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి





**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 17.**

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ ఆదేశాల మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపు మేరకు ఢిల్లీలోని ఇండియా యూఎస్ ట్రెడ్ డీల్,దేశంలోని రైతుల హక్కులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని యూత్ కాంగ్రెస్ ఆఫీస్ నుండి జంతర్ మంతర్ వరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బయలుదేరి నిరసన కార్యక్రమాలు చేపట్టారు.పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో ఇల్లందు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,కార్యకర్తలు కూడా పాల్గొని తమ నిరసన తెలియజేశారు.ఈ నిరసనల్లో భాగంగా నిరుద్యోగం,యువత సమస్యలపై జాతీయ స్థాయిలో గళం విప్పారు.ఈ ఆందోళనల్లో భాగంగా యువజన కాంగ్రెస్ దేశవ్యాప్తంగా వచ్చిన నాయకులతో కలిసి నినాదాలు చేశారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా,యువత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ ఆందోళన నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి యువజన కాంగ్రెస్ ప్రయత్నించింది.

## కొత్తపేట గ్రామపంచాయతీలో మంచినీటి సమస్యలకు చెక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 17.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో ఎస్సి కాలనీవాసుల కొంతకాలంగా ఎదుర్కొంటున్న మంచినీటి ఇబ్బందులను గమనించిన సర్పంచ్ ప్రవీణ్ నాయక్ వెంటనే స్పందించి బోర్ వెల్ కు కొత్త మోటర్ ఏర్పాటు చేసి గ్రామస్తుల నీటి సమస్యలకు చెక్ పెట్టారు.ప్రజల అవసరాలను అర్థం చేసుకొని పలు కాలనీల్లో నీటి సమస్యలను పరిష్కరిస్తూ అందరికీ అండగా నిలుస్తున్న సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ పలువురు సర్పంచ్ లకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మూడు నాగమ్మ బోర్ వెల్ మోటర్ స్విచ్ ఆన్ చేసి ఓపెనింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ బొల్లి జయంతి నీ సన్మానించిన జిల్లా ఎస్పీ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 17.**

బయ్యారం మండలం జగ్గుతండా గ్రామంలో శాంతి భద్రతలపై గ్రామ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ మంచి అవగాహనతో పని చేస్తూ గ్రామాన్ని సీసీ కెమెరా ఏర్పాటు చేసి గ్రామాన్ని భద్రతపరంగా ముందుకు తీసుకెళ్తున్న తీరును అభినందిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పి డా.శబరిష్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జగ్గుతండ సర్పంచ్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పంచాయతీలో శాంతి భద్రతలు కాపాడడంలో అవి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జిల్లా పోలీస్ యంత్రంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతి రావు,గార్ల బయ్యారం సీఐ రవీందర్,ఎస్ఐ తిరుపతి,వివిధ గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ శంభులింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**నేషనలిస్ట్ వాయిస్‌రామన్నపేట మండలం మార్చి 17**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో శ్రీ శంభులింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగ నిర్వాహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రోజు రాత్రి శంభులింగేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి వెల్లంకి పద్మశాలి సంగం నుండి పట్టు వస్త్రాలు సమర్పించారు.2001-02 పదవ తరగతి బ్యాచ్ అన్నప్రసాధ వితరన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ శ్రీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు,దేవాలయ కమిటి చైర్మన్ వనం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఆత్రం సుగుణక్క

**జన్నారం 17 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**

గత ఉమ్మడిఅదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అజ్మీర గోవింద్ నాయక్ మృతి పట్ల టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.సోమవారం రాత్రి ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ అజ్మీర గోవింద్ నాయక్ ప్రజల కోసం అంకితభావంతో సేవలందించిన ప్రజానాయకుడని కొనియాడారు. ఖానాపూర్ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని సంపాదించారని తెలిపారు. ఆయన మరణం రాష్ట్ర ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. గోవింద్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు.సుగుణక్క వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# విశ్వకర్మ యోజన స్కీం లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం లో భాగంగా ట్రైనింగ్ పూర్తయిన వారికి మంగళవారం రోజున కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నగునూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి టూల్ కిట్స్ భాగంగా లబ్దిదారులకు 15000 రూపాయల కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా దేశంలోని లక్షలాది మంది లబ్ది పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. 18 రకాల కుల వృత్తుల వారికి శిక్షణతో , సర్టిఫికెట్ ,మూడు లక్షల వరకు రుణ సదుపాయం, టూల్ కిట్స్ ను ఈ పథకం ద్వారా పొందవచ్చన్నారు. విశ్వకర్మ యోజన స్కీం ఎంతో సత్ఫలితాలను ఇస్తుందని , ఎంతోమందికి ఈ పథకం అండగా నిలిచి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. కులవృత్తుల ప్రోత్సాహం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అందిస్తున్న విశ్వకర్మ యోజన స్కీంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులవృత్తులు నిలదుక్కుకోవడానికి విశ్వకర్మ యోజన ద్వారా చేయూతనందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కరీంనగర్లో స్కీం అమలు కోసం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, కొమురయ్య, గ్రామ సర్పంచ్, సాయల్ల శ్రావణి,మహేందర్ జిల్లా నాయకులు,కొత్తకొండ దీపక్ తేజ, మైనారిటీ మోర్చా అధ్యక్షులు అఫ్రోజ్, బూత్



అధ్యక్షులు ఆవుల రాజు, వరి అజయ్, సాయిల్ల వినయ్,బీజేపీ నాయకులు దావు సంతోష్,మోహన్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, శ్రీనివాస్,హరీష్, వెంకటేష్, సచిన్ సంజయ్,వేణు, మదన్, కుమార్, వెంకటేష్, గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

# 19 నుండి చైత్ర మాస వసంత నవరాత్రోత్సవాలు

## - శ్రీ దుర్గాభవానీ అమ్మవారు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఈనెల 19 నుండి 28 వరకు చైత్ర మాస వసంత నవరాత్రోత్సవాలు జరుగుతాయని ఆలయ ఫౌండర్, చైర్మన్ వంగల లక్ష్మన్ తెలిపారు. ఈ వసంతోత్సవాలలో భాగంగా 18వ తేదీ బుధవారం ఉదయం 6గంటలకు శ్రీదుర్గాభవానీ అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం, మహా హారతి, ధ్వజారోహణం, ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. 19వ తేదీ గురువారం ఉదయం పుణ్యాహవాచనం, కలశ స్థాపన, ఉగాధి పండుగ సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ, విశేష హారతులు, ప్రత్యేక పూజలు, సాయంత్రం 5గంటలకు ఉగాధి పంచాంగ శ్రవణం జరుగుతుందని ఆయన పెర్కొన్నారు. ఈ నవరాత్రుల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం 8.30కి, సాయంత్రం 7 గంటకు విశేష హారతి, పూజలు జరుగుతాయని. 28వ తేది శనివారం ఉదయం 9 గంటలకు చండీహోమం, మధ్యాహ్నం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# జనగణనపై పూర్తి అవగాహనతో ముందుకెళ్లాలి

## శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

జనగణన-2027 కోసం ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు. 2027 జనగణన పై అధికారులకు కలెక్టరేట్ లోని మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఈనెల 15 నుండి చార్జ్ ఆఫీసర్లు, అదనపు ఛార్జ్ అధికారులు, జిల్లా అదనపు పు సెన్సెస్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మంగళవారం హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జన గణన కోసం సూచించిన ఆప్ రిజిస్ట్రేషన్, పనితీరు తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు వస్తుంటాయని, ఉన్నతాధికారులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకొని పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అన్నారు. టెక్నికల్ అంశాలు, నియమ నిబంధనలు స్పష్టంగా తెలుసుకోవాలని, నవీకరించిన మార్గదర్శకాలను పాటించాలని అధికారులకు సూచించారు. శిక్షణ ఇచ్చేవారు అధికారుల సందేహాలు నివృత్తి చేయాలని, ప్రతి అంశంపై క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు. మండల చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనకు చార్జ్ అధికారులుగా నాయబ్ తహసిల్దార్లు, పట్టణ చార్జ్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, అదనపు ఛార్జ్ అధికారులుగా టౌన్ ప్లానింగ్ అధికారులు, జిల్లా అదనపు సెన్సెస్ అధికారులుగా పలువురు జిల్లా స్థాయి అధికారులు శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సిపిఓ రామ్ దత్తారెడ్డి తదితరులు ఉన్నారు.





# ముఖ్యమంత్రి గారు మా గ్రామాన్ని మండలం చేయండి

## ఏటి ఆంజనేయులు కాంటెస్టెడ్ ఎంపీ మెదక్ పార్లమెంట్

**నంగునూర్ నేషనలిస్ట్ వాయిస్,,**

నంగునూరు మండలం పాలమాకుల గ్రామాన్ని మండలం చేయాలని స్థానిక మండల తహసిల్దా గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది పాలమాకుల గ్రామం నంగునూరు మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయతీ దాదాపుగా 40 సంవత్సరాల నుంచి మా గ్రామాన్ని మండలం చేయాలని ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారికి ప్రజాప్రతినిధులకు ఎంతోమందికి విన్నవించినా కూడా ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకొని మా పాలమాకుల గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు 40 ఏళ్ల పాలమాకుల గ్రామ అభివృద్ధి ఉద్యమం కు తోడ్పాటును అందిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సంవత్సరం కాలం రిలే నిరాహార దీక్షలో నడిపినటువంటి గ్రామం సంవత్సరాల నుంచి మా గ్రామాన్ని మండలం గా చేయాలని గ్రామ ప్రజలందరూ 16 గ్రామాల ప్రజల తీర్మానాలతో ఎంతోమంది అధికారులను కలిసిన ఈ పాలమాకుల గ్రామానికి 8 కిలోమీటర్ల లోపు 16 గ్రామాలు నిరంతరం రవాణా తో కూడుకున్నటువంటి రవాణా మార్గం కూడా ఉన్నందున అలాగే సిద్దిపేట జిల్లా కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉండి ఈ గ్రామం మీదుగా నిరంతరం రవాణా నిత్యవస సరుకుల క్రయవిక్రయాల నిరంతర ప్రక్రియ చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ అందుబాటులో ఉన్నటువంటి గ్రామం కావున దయచేసి ప్రజల అవసరాల దృశ్య అలాగే పాలమాకుల గ్రామ ప్రజల 40 సంవత్సరాల ఉద్యమాన్ని గుర్తిస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు పాలమాకుల గ్రామాన్ని వెంటనే మండలం చేయాలని కోరుచున్నాము.



# హిందూ సమ్మేళన నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో హిందూ సమ్మేళనం నిర్వహించడానికి కమిటీని ఏర్పాటు చేశారు.శ్రీ యజ్ఞవరాహస్వామి హిందూసమ్మేలనసమితి గాఈ కమిటీ కి ఈ సందర్భంగా నామకరణం చేశారు. పుర ప్రముఖులు చందాసుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కమిటీ కి అధ్యక్షులుగా చొల్లేటి రమేష్ ,కార్యదర్శి గాబూట్ల పవన్ కుమార్ , కోశాధికారిగా గంద్ర సత్యనారాయణ మహిళా ప్రముఖులుగా బండపల్లి ఉదయ తదితరులను ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభాగ్ సహవ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళీధర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత , ఎందుకు నిర్వహించుకోవాలనే విషయంపైన అవగాహన కల్పించారు చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి ,మండల కార్యవాహ మాదాసు విక్రమ్ , మండలవ్యవస్థాప్రముఖ్ తాడెంఐలయ్య , శాఖా కార్యవాహ ఎం లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాల కొప్పునూరు లో స్వయం పరిపాలన దినోత్సవం

## ముఖ్య అతిథిగా ఎంఈఓ పిఆర్ రజేందర్ రావు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

కొప్పునూరు యందు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి ఎంతో చక్కగా బోధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను సమర్థంగా నిర్వర్తించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్, డిఈఓ, ఏంఈఓ, ఎచ్ఏం, వంటి బాధ్యతలను స్వీకరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. కలెక్టర్‌గా నితిన్ కుమార్, డిఈఓ గా హర్షవర్ధన్, ఏంఈఓ గా రంజిత్ కుమార్, ఎచ్ఏం గా సలోమి బాధ్యతలు నిర్వర్తించారు. ఉపాధ్యాయులు గా వ్యవహరించిన సౌమిత్, కార్తీక్, నిషాంత్, రంషీన్, హేమ, విక్రమ్, రిషితేజ, వైష్ణవి, ఫెరోజ్, సమంత, ప్రవీణ్ కుమార్, హేమంత్, అభిరామ్, వర్షిత, రాకేష్, అభినేత్రి తదితరులు ఎంతో చక్కగా బోధించి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమానికి జడ్జిగా శివ శంకర్ వ్యవహరించారు. పోటీలలో విజేతలు మొదటి బహుమతి సలోమి, లిఖిత, ద్వితీయ బహుమతి సమంత, తృతీయ బహుమతి హేమ, రంషీన్ ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి పిఆర్ రాజేందర్ రావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు, అనూష, ఉపాధ్యాయులు మధు, ఏపిపిసి చైర్మన్ రామకృష్ణమ్మ , శ్రీ విద్య, స్వీపర్ షహజాది, రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు ఖాజాభాను లక్ష్మి, మరియు మండలం లోని టీచర్స్ పాల్గొన్నారు.



# ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీల అమలుపై చిన్నంబావి తాహశీల్దార్ వినతి పత్రం అందజేత

## జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి

## మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశానుసారం చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, పిలుపు మేరకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీల అమలుపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఆర్ ఐ రాములు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ మొదటగా రైతు భరోసా నిధులను రైతు ఖాతాలో జమ చేయాలని, కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని, వృద్ధులకు వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, మహిళలకు 2,500 పెన్షన్ ఇవ్వాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు కార్మికులకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వలని, అదేవిధంగా ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి కూడా పూర్తి కానందున ఇట్టి హామీలను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ చిన్నంబావి మండల శాఖ ఆధ్వర్యంలో చిన్నంబావి మండల తహసిల్దార్ కు వినత పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, అనుకలి సంపత్ కుమార్, దాసరి నారాయణ, డిఎన్ రాజు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం వెలిపాడ్ కోసం తాటి చెట్లు నరకడం సరికాదు

## - గీత కార్మికుల పొట్ట కొడితే ఊరుకోం..

## - తాటి చెట్ల నరికివేతను విరమించుకోవాలి..

## - మండల బిఆర్ఎస్ అధ్యక్షులు లింగం గౌడ్ డిమాండ్..

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్,,**

నంగునూరు మండలంలోని నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా గీత కార్మికులకు ఉపాధినిచ్చే తాటి చెట్లను తొలగించడం కార్మికుల పొట్ట కొట్టడమేనని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, నంగునూరు సహకార సంఘం మాజీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ అన్నారు. నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 22న ప్రారంభిస్తున్న సందర్భంగా ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఉన్న తాటి చెట్లను కొట్టి గీతా కార్మికుల పొట్ట కొట్టడం సబబు కాదని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నర్మెట గీతా కార్మికులతో కలిసి తాటి చెట్ల తొలగింపును అడ్డుకొని మాట్లాడారు. గ్రామంలో ఫ్యాక్టరీ ఏర్పాటయితే దాని చుట్టుపక్కల ఉన్న తాటి చెట్లతో గీతా కార్మికులకు ఎంతో ఉపాధి లభిస్తుందని ఆశించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ దిగేందుకు గీతా కార్మికులకు ఉపాధి నిచ్చే తాటి చెట్లను కొట్టేందుకు అధికారులు ఏర్పాటు చేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనలో గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు గ్రామ గ్రామాన తాటి ఈత మొక్కలు నాటి ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ కూడా ఒక ఈత మొక్క కానీ తాటి మొక్క గాని నాటిన పాపాన పోలేదని మండిపడ్డారు. సీఎం హెలిప్యాడ్ దిగేందుకు అనువైన ప్రాంతం ఫ్యాక్టరీ ఎముక భాగంలో ఉన్నప్పటికీ ఫ్యాక్టరీ పక్కనే ఉన్న రైతు పొలాలలోని తాటి చెట్లను తొలగించాలని అధికారులు ప్రయత్నాలు చేయడం తగదు అన్నారు. గ్రామంలో సుమారుగా 60 మంది గీతా కార్మికులు కులవృత్తి అయిన తాటి చెట్లపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తాటి చెట్ల తొలగింపు చర్యను మానుకొని వేరే ప్రాంతంలో హెలిపాడ్ దిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సహకార సంఘం మాజీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పుప్పాల నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీకాంత్,, గీత కార్మిక సహకార సంఘం నాయకులు, యాదగిరిగౌడ్ రాములు గౌడ్, శేఖర్ గౌడ్, సురేష్ గౌడ్, నాయకులు సతీష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, చింటూ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# అంతర్జిల్లా ఆలయ చోరీ ముఠాను పట్టుకున్న రామచంద్రపురం పోలీసులు

**రామచంద్రపురం / నేషనలిస్ట్ వాయిస్:**

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పరిధిలోని అశోక్ నగర్‌లో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో ఈ నెల 10వ తేదీన జరిగిన దొంగతనం కేసును రామచంద్రాపురం పోలీసులు వేగంగా ఛేదించారు. ఆలయ నిర్వాహకుడి ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరు కందడ మహేందర్ రెడ్డి (27 కేసులు), ఉప్పు సాయి కుమార్ (11 కేసులు), నమలి శ్రీనివాస్ (10 కేసులు)గా గుర్తించబడ్డారు. ఈ ముఠా ఆలయాల వద్ద ముందుగా రెక్కీ చేసి, సీసీటీవీ లేకపోవడం, భద్రతా లోపాలు ఉన్నవి ఎంపిక చేసుకునేది. రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడి బంగారం, వెండి ఆభరణాలు అపహరించేది. పోలీసులు వీరి నుంచి 6.2 తులాల బంగారం, 8 కిలోల వెండి (కిరీటం, నాగభరణం, పూజా సామగ్రి సహా) స్వాధీనం చేసుకున్నారు. పోలీసు సూచనలుఆలయ నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసులు హెచ్చరించారు. శేరిలింగంపల్లి జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి పర్యవేక్షణలో ఆర్సీపురం పోలీసు బృందం ఈ కేసు ఛేదించింది. అనుమానాస్పద వ్యక్తులను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు పిలుపునిచ్చారు. బృందాన్ని డీసీపీ అభినందించారు.







# కరాటే ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా త్రివేణి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 17**

రెండు తెలుగు రాష్ట్రాల షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలను స్థానిక ఎంబి గార్డెన్స్ ఖమ్మం నందు, వినోద్ కరాటే అకాడమీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యార్థిని విద్యార్థులు పలు విభాగాలలో బహుమతులను గెలుచుకున్నారు, త్రివేణి కరాటే మాస్టర్ వీరన్న బెస్ట్ రిఫరీ అవార్డును గెలుచుకున్నారు అలాగే త్రివేణి పాఠశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గెలుచుకుంది. త్రివేణి పిల్లలు ఈ అవార్డులు గెలుచుకోవడం పట్ల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేస్తూ మున్ముందు జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ త్రివేణి పిల్లలు చదువులు ఆటపాటల్లోనే కాకుండా ఇలాంటి స్వీయ రక్షణ విద్యలో కూడా ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ పాల్గొని పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వినోద్ మాట్లాడుతూ కరాటే స్వీయ రక్షణకు అలాగే శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవం లో పాఠశాల కరాటే మాస్టర్ వీరన్న వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు








# మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

## - డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

మాధకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమిష్టి కృషితో డ్రగ్స్ రహిత కరీంనగర్ గా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాన్షియస్ నెస్ క్లబ్బులు చురుగ్గా పనిచేసే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని పలు సంక్షేమ శాఖ అధికారులను కూడా డ్రగ్స్ నివారణ కార్యక్రమాల్లో, సమావేశాలు భాగస్వాములను తెలిపారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికలను డ్రగ్స్ నిర్మూలన ఒక ముఖ్యమైన అంశమని తెలిపారు. అందుకు తగిన రీతిలో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలోని యాంటీ డ్రగ్ కమిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయని తెలిపారు. వివిధ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని అన్నారు. ప్రజా రవాణా ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిషేధిత ఇంజక్షన్లు, టాబ్లెట్లు వినియోగించినా, సరఫరా చేసిన బాధ్యులపై క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. జిల్లాలో గత రెండు నెలల్లో డ్రగ్ సంబంధిత కేసులు 3 నమోదు కాగా ఆరుగురిని అరెస్టు చేశారు. 578 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, నెంబర్లు రాజేంద్రప్రసాద్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు






# నేడే కబడ్డీ పోటీలు ప్రారంభం

## చిన్నంబావి మండల కేంద్రంలో తాలుక స్థాయి కబడ్డీ పోటీలు

## ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి,

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కబడ్డీ పోటీలో మొదటి విజేతకు నగదు బహుమతి 30,000 వేల రూపాయలు. ద్వితీయ విజేతకు నగదు బహుమతి 15000వేల రూపాయలు. ఆటలు ప్రారంభ తేదీ 18/3/2026, రోజున చిన్నంబావి మండల కేంద్రంలోని ఉదయం 8:00 గంటలకు మొదటి కబడ్డీ ఆట ప్రారంభం అవుతుంది. ఫైనల్ మ్యాచ్ ఉగాది పండుగ రోజున ఉంటుంది. ప్రతి మ్యాచ్ కు బెస్ట్ రైడర్, బెస్ట్ క్యాచర్ షీల్డ్ ఉంటుంది. మరియు కబడ్డీ మ్యాన్ అఫ్ ది సిరీస్ ఉంటుంది. టీములు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 1) తగరం ఉగ్ర నరసింహ 7075422618, 2) పరిమళ ప్రకాష్ 9052817433, 3) జింకల రమేష్ 9010099268, ఈ యొక్క నెంబర్లను సంప్రదించగలరు. నియమ నిబంధనలు 1) ప్రతి కబడ్డీ టీం సమయస్ఫూర్తిని పాటించాలి. సమయానికి రాని టీమును క్రాస్ చేయబడును. 2) ఆటలో తుది నిర్ణయం కబడ్డీ అంపైర్ ది. 3) క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన టీమును మేనేజ్మెంట్ జోక్యం చేసుకొని టోర్నమెంట్ నుండి తొలగిస్తుంది. 4) ప్రతి టీము క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి సోదరా భావంతో కబడ్డీ ఆటను కొనసాగించాలి. 5) మీకు ఏమైనా సందేహాలు ఉంటే పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పూర్తి సమాచారం తీసుకుని ప్రతి ఒక్కరు ఈ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ కూడా పాల్గొనే విధంగా ప్రయత్నం చేయగలరని మేనేజ్మెంట్ తరపున కోరుచున్నాము.




# నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిది - ఎమ్మెల్యే జిఎంఆర్

## రెండు లక్షల 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని నర్రగూడ, బీరంగూడ డివిజన్ పరిధిలోని భ్రమరాంబికనగర్ కాలనీలకు చెందిన ఆలకుంట సాయి కుమార్, బూస ప్రసన్నలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన రెండు లక్షల 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ సేవలు చిరస్మనీయం మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**దండేపల్లి మార్చ్-17(నేషనలిస్ట్ వాయిస్)**

ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా గోవింద్ నాయక్ నియోజకవర్గనికి చేసిన సేవలు చిరస్మనియమని జగిత్యాల మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు సోమవారం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ మరణ వార్త తెలుసుకొని మంగళవారం లింగాపూర్ స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే బహుతికయాన్ని కీ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రజాప్రతినిధిగా ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అయన ప్రజాసేవా స్ఫూర్తి అందరికీ అదర్శంగా నిలుస్తుందన్నారు. గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి పవిత్ర అత్మకు శాంతి చేకూరాలని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తెలిపారు.





# మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో అనారోగ్యానికి గురిఐ ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే రోగులకు వైద్యానికి ఆయన ఖర్చు లో కొంత సహాయకారిగా ఉంటుందని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కొంత ఆర్థిక సహాయం సీఎం చంద్రబాబు సాయం చేయడం జరుగుతుందని మంగళవారం నాడు ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దత్ అన్నారు. గత ప్రభుత్వం ఈ సీఎంఆర్ఎఫ్ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని వేలాదిమంది పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మండలంలోని పెద్ద కొమిర, మేడూరు, నెమలి, ఆర్లపాడు ,కనుమూరు గ్రామాలలో శావల దత్ ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శివనాథ్( చిన్ని) సహకారంతో మంజూరైన సుమారు 3,06,149 రూపాయల విలువ కలిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షు లు చెరుకూరి రాజేశ్వరరావు, మండల టిడిపి నాయకులు దేవ భక్తుని సీతారాం ప్రసాద్, ఎం రామకృష్ణ, రేగళ్ల వీరారెడ్డి, దిరిశాల వెంకట కృష్ణారావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, పాల్గొన్నారు. నెమలి గ్రామ సి ఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శావల దత్ సురావజ్జుల జ్యోతి అనే మహిళకు సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి కార్యదర్శి వి రాజశేఖర్, టిడిపి నాయకులు బెల్లం మధుసూదన్ రావు, పామర్తి కొండలరావు, వనమా చినబాబు, బెల్లం రామారావు, దారా రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గురువుకు మరణం లేదు

## విద్యార్థుల హృదయాలలో తరతరాలుగా జీవిస్తూనే ఉంటారు
## కీర్తిశేషులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాయల వెంకటేశ్వర్లు
## సంతాప సభలో టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 17**

పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వై వి అధ్యక్షతన జరిగిన సభలో ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ గురువు అంటే కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాదు తన జీవితాన్నే దీపంగా వెలిగించి చుట్టూ ఉన్న శిష్యుల హృదయాలలో జ్ఞాన వెలుతురు నింపే మహాత్ముడు. అటువంటి ఆదర్శ భావాలతో, అంకితభావంతో సేవలందించిన గురువు రాయల వెంకటేశ్వర్లు . విద్యార్థుల మనసుల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయారు.కీర్తిశేషులు రాయల వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తిని కేవలం జీవనోపాధిగా కాకుండా, జాతి నిర్మాణానికి అంకితమైన పవిత్ర సేవగా భావించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామంచికల్లు, అష్ట గుర్తి, జానంపేట, గేట్ కారేపల్లి, ఉన్నత పాఠశాల లో వారు చేసిన బోధనా సేవలు అమూల్యమైనవి. కష్టపడే విద్యార్థిని ప్రోత్సహించడంలో, వెనుకబడిన బాలుడిని ముందుకు నడిపించడంలో, విద్యార్థిలో ఉన్నత లక్ష్యాలను జాగృతపరచడంలో ఆయన చూపిన నిబద్ధత అనన్యసామాన్యమైనది. వారి దగ్గర చదువుకున్న విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాలలో సేవలందిస్తున్నారు. ప్రభుత్వ అధికారులుగా, సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా , ఉపాధ్యాయులుగా, సామాజిక కార్యకర్తలుగా, వివిధ రంగాలలో నిపుణులుగా రాణిస్తున్న ఆ మాజీ విద్యార్థులందరూ తమ విజయాల వెనుక స్వర్గీయ రాయల వెంకటేశ్వర్లు స్ఫూర్తి ఉందని గర్వంగా చెప్పుకున్నారు . తమకు జీవిత పాఠాలు నేర్పిన గురువు సంతాప సభకు స్వయంగా హాజరై అశ్రు నయనాల మధ్య శ్రద్ధాంజలి ఘటించారు.ఇది ఒక ఉపాధ్యాయుని జీవితానికి లభించే అత్యున్నత గౌరవం. కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ "నిజమైన ఉపాధ్యాయునికి మరణం లేదు.. ఆయన విద్య నేర్పిన విద్యార్థుల హృదయాలలో తరతరాలు జీవిస్తూనే ఉంటాడు" అని పేర్కొన్నారు. రాయల వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తికి నిర్వచనంగా నిలిచారని, ఆయన అంకితభావం యావత్ ఉపాధ్యాయ సమాజానికి ఆదర్శమని ఆయన కొనియాడారు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ విద్యార్థులు తమ ప్రియ గురువుతో గడిపినజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.వారి ఉదాత్త వ్యక్తిత్వం అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసింది.




ఈ సంతాప సభ కార్యక్రమంలో టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .వేలాద్రి , టీజీవో జిల్లా ట్రెజరర్ శేషు, పి ఆర్ పి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట్ నరసయ్య , పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేకర్ రావు, విజయ్ కుమార్ , టీఎన్జీవో ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రెటరీ తాళ్లూరు శ్రీకాంత్ పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు ఎన్ కృష్ణమోహన్, కె వి ఎస్ చలపతిరావు, పిఆర్పిఏ జిల్లా కో- కన్వీనర్ పి. కొండలరావు పి ఆర్ పి ఏ కుటుంబ సభ్యులు. కొత్తా శ్రీనివాసరావు , ఎం దామోదర్ రెడ్డి , బండారు కోటేశ్వరరావు, తాతా రాఘవయ్య, కందుల కుటుంబరావు, రాయల వెంకటేశ్వరరావు , కొండా వెంకటేశ్వర్లు , పోట్ల వెంకటప్పయ్య , నూతలపాటి చలమయ్య, దండాల రామారావు , పోట్ల నాగేశ్వరరావు, తుళ్లూరు వెంకటేశ్వర్లు, దుగ్గినేని శ్రీనివాసరావు, పి. ప్రసాద్ రావు, డి.వెంకట్ రెడ్డి , దామోదర్ రెడ్డి ,పి ఆర్ టి యు కుటుంబ సభ్యులు. వినోద్ , వై నాగేశ్వరరావు, తాళ్లూరి చంద్రశేఖర్ ,సోదర సంఘాల బాధ్యులు తాళ్లూరి వేణు , రాయల రవికుమార్ , కళ్యాణపు నాగేశ్వరరావు , రంజాన్, రంగనాథ్, ధరావత్ రాములు, కుటుంబ సభ్యులు జివ్వాజి సరోజిని, రాయల సప్తమి మరియు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు, స్నేహితులు, పాల్గొన్నారు.

# జన్నారం మండల అభివృద్ధిలో పాత్రికేయుల భాగస్వామ్యం ఎంతో కీలకం!

- ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి అభినందన సన్మాన కార్యక్రమం

నిర్వహించిన సాయిని ప్రసాద్ నేత (SCT ఛైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు TNMVS OUJAC, BRS పార్టీ యువనాయకులు

**జన్నారం 17 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా భావించే పాత్రికేయరంగం ప్రజా సమస్యల పరిష్కారం, సమాజ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పత్రికలు కృషిచేస్తాయని సాయిని ప్రసాద్ నేత పేర్కొన్నారు. జన్నారం మండల కేంద్రంగా ఇటీవల ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి వెంకటయ్య లతో పాటు వారి కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అలాగే విషయ పరిజ్ఞానాన్ని అందించడంలో పాత్రికేయులు చేస్తున్న కృషిని గుర్తు చేశారు. బాధ్యతాయుతంగా పనిచేస్తే సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పాత్రికేయుల హక్కుల సాధనకై, వారి సంక్షేమం కోసం నూతన కార్యవర్గం కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు శెట్ పల్లి సత్యం, ఓల్లాల నర్సాగౌడ్, జూనుగురు మల్లయ్య, సింగం రమేష్ , దుర్గం వినోద్ , సాయిని రాము తదితరులు పాల్గొన్నారు.






# ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని తాసిల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకులు వినతిపత్రం అందజేత

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 17**

మంగళవారం తెలంగాణ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాలతో మరియు జిల్లా పార్టీ సూచనతో చింతకాని మండల తాసిల్దార్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజులలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ముఖ్యంగా ప్రజలకు హామీ ఇచ్చినటువంటి పెన్షన్ల పెంపు, రైతు భరోసా కింద కౌలు రైతులకు 15000, వ్యవసాయ కూలీలకు 12000 వరి పంటకు 500 బోనస్ ఇస్తామని, యువ వికాసం కింద యువకులకు 5లక్షల వరకు విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంలో విఫలమైందని, ముఖ్యంగా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, అలాగే 500 కే గ్యాస్ సిలిండర్, చేయూత కింద 4000 నెలవారి ఫించను, 10లక్షలు వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా లాంటి హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొండా గోపి ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ధర్నాలు రాస్తారోకోలు ఉంటాయని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఆవులూరు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు కోరిపెల్లి శ్రీను చెన్నూరి నాగచారి, వేముల ఎల్లయ్య, గోదాప్రసాద్,పులి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణకు మాజీ ఎంపీ నామ నివాళి

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి17 :**

తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఇఓ మోరంపూడి సత్యనారాయణ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్వగృహానికి చేరుకుని సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం వారి సోదరుడు మోరంపూడి ప్రసాద్ రావు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, తల్లాడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీను, దుగ్గిదేవర అజయ్, బీఆర్ఎస్ నాయకులు నాయుడు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ కనకయ్య, శెట్టిపల్లి లక్ష్మణరావు, వెంకటరెడ్డి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో 'ఉత్తమ ప్యాక్స్'గా పైడిమడుగు

## సిక్కింలో NAFSCOB అవార్డు అందుకోనున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహమ్మద్ అసద్

**నేషనలిస్ట్ వాయిస్ జగిత్యాల న్యూస్(మార్చ్ 17):**

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని పైడిమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ,రాజా జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు గాను, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్స్ సంస్థ పైడిమడుగు ప్యాక్స్ను "ఉత్తమ ప్యాక్స్" అవార్డుకు ఎంపిక చేసింది. ఈ విషయాన్ని సంఘం పర్సన్ ఇన్ ఛార్జ్ మరియు అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహమ్మద్ అసద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. రైతులకు అందిస్తున్న రుణాలు, రికవరీ శాతం, పారదర్శకమైన కంప్యూటరైజేషన్ విధానం మరియు ఇతర బ్యాంకింగ్ సేవలలో పైడిమడుగు ప్యాక్స్ అగ్రస్థానంలో నిలిచింది.దానికి గాను మంగళవారం రోజున సిక్కిం రాజధాని గ్యాంగ్టక్లోని మనన్ కేంద్ర కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన వేడుకలో ఈ జాతీయ పురస్కారాన్ని అందజేయనున్నారు. కేంద్ర సహకార శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు మరియు వివిధ రాష్ట్రాల సహకార బ్యాంకుల ప్రతినిధుల సమక్షంలో ఈ అవార్డును ప్రదానం చేశారు . ఈ సందర్భంగా మహమ్మద్ అసద్ మాట్లాడుతూ, జిల్లా సహకార అధికారి నిరంతర పర్యవేక్షణ, ప్యాక్స్ సిబ్బంది నిబద్ధత మరియు సభ్యులైన రైతుల సహకారం వల్లే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు.జాతీయ స్థాయిలో ఉత్తమ ప్యాక్స్గా జిల్లాకు చెందిన సంఘం ఎంపికవ్వడం పట్ల జిల్లాలోని రైతులు మరియు సహకార రంగం హర్షం వ్యక్తం చేసింది



# రాష్ట్ర వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో కొట్టాల సర్పంచ్ కు సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్చండూరు/ మర్రిగూడ మండలం మార్చి 17**

మంగళవారం నల్గొండ జిల్లాలో జరిగిన నూతన వికలాంగుల కమిటీ జిల్లా అధ్యక్షుని ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షుడు కాలే జంగయ్య. ఈ సందర్భంగా మర్రిగూడ మండలం కొట్టాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ కల్లెట్ల లింగయ్య సాగర్ నీ సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఒక వికలాంగునీ గా నన్ను కొట్టాల గ్రామ ప్రజలు ఏకగ్రీక సర్పంచిగా చేసినందుకు గ్రామ ప్రజలకు వికలాంగుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు,సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు.




# సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మేజర్ గ్రామపంచాయతీ సారపాక ప్రెసిడెంట్, గుగులోత్ శివరాం నాయక్ ఎన్నిక

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 17, పినపాక ప్రతినిధి.**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అత్యధిక మెజార్టీ సాధించి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ మరియు కూటమి అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ ను ఈరోజు భద్రాచలంలో జరిగిన రాష్ట్ర స్థాయి సర్పంచుల సంఘం సమావేశంలో ఆయనను సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది....

# గ్రామ సభల్లో బాలల హక్కులపై అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



బాలల హక్కుల పరిరక్షణపై గ్రామ సభల్లో ప్రజలందరికీ విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. జాతీయ బాలల పరిరక్షణ కమిషన్ సూచన మేరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, ఉపాధ్యాయులకు బాలల హక్కుల పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లోనూ నిర్వహించే గ్రామ సభల్లో బాలల హక్కులపై అవగాహన కల్పించాలని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్థాయి అధికారులకు ఈ అవగాహన చాలా అవసరమని తెలిపారు. బాలల హక్కులు ఉల్లంఘిస్తే ఏ విధంగా శిక్షార్హులవుతారో వివరించాలని అన్నారు. అంగన్వాడి, ఆశ, గ్రామ కార్యదర్శి, సర్పంచులకు బాల్య వివాహాలు, బాలల హక్కుల ఉల్లంఘన, బాల పరిరక్షణ చట్టాలు వంటివి తెలియజేయాలని అన్నారు. బాధిత చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సౌకర్యాలు, బాలసదనాల గురించి అందరికీ అవగాహన అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ అధికారి పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ పాఠశాల పరిసర ప్రాంతాలలో చెట్లను తొలగించిన ఎన్ ఎస్ ఎస్ శిబిరం

గ్రామంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆరోగ్య పరిరక్షణ.

పచ్చదనం.. పరిశుభ్రత...

మిషన్ భగీరథ నీటి వినియోగం పై అవగాహన

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం మార్చి 17**

నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ఆరవ రోజు కు చేరుకుంది. మంగళవారం ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత,మిషన్ భగీరథ నీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శిబిరంలో జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు,చెట్లను తొలగించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్,పిఓ డాక్టర్ ఐతరాజు శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ ఉజ్జిని ఉషా అనిల్ రావు,గుండ్రపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, కళాశాల అధ్యాపక బృంద బాలసైదులు,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,పద్మజ,సంధ్యా, ప్రమీల,జ్యోతి,సునీత,వెంకన్న తో పాటు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటి మీద మతోన్మాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన - ఎమ్మార్పీఎస్

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 17**

యాదాద్రి భువనగిరి జిల్లా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఎన్నిక సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ బ్రాహ్మణులు చదువుతున్న ఆశీర్వాద శ్లోకము మనువాద శ్లోకములు,ఆ శ్లోకములో మమ్ములను కించపరిచే విధంగా ఉన్నాయో లేదా దీవించే విధంగా ఉన్నాయో ఆ శ్లోకములు సంస్కృతంలో ఉండడం వలన మాకు అర్థం కావడం లేదని అన్నారు.అందుకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కల్పించుకొని హిందువులను బ్రాహ్మణులను దూషించాడని దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటిపై రాళ్లతో,టమాటాలతో,కోడిగుడ్లతో దాడి చేయడం యావత్ తెలంగాణ మాదిగలపై దాడి చేసినట్టుగా భావిస్తున్నామని రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన దళిత ఎమ్మెల్యేను అవమానపరిస్తే రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లుగా పరిగణిస్తున్నామని అన్నారు.ఈ విషయంపై మందుల సామేలు బ్రాహ్మణ సమాజానికి నేను ఉద్దేశపూర్వకంగా అనలేదు నా మాటలు మీకు బాధ అనిపించినట్లయితే నా మాటల్ని వెనక్కి తీసుకుంటున్నాను అని క్షమాపణ కోరారు. అయినా కూడా బండి సంజయ్ కల్పించుకొని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో దాడి చేయించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాము.దానికి నిరసనగా మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇన్చార్జి కూరెల్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ అధ్యక్షతన బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ,ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బొట్ల శ్రీనివాస్ మాదిగ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య మాదిగ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి మాదిగ,జిల్లా అధికార



ప్రతినిధి గుర్రం మహేందర్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు వెల్మజాల యాదయ్య మాదిగ,ఇటిక్యాల శ్రీనివాస్ మాదిగ,చల్లూరి యాదగిరి మాదిగ,కొంపెల్లి భాస్కర్ మాదిగ, బైరపాక సురేష్ మాదిగ,భువనగిరి మండలాధ్యక్షులు ఇటిక్యాల బాలరాజు మాదిగ, ఆలేరు మండల అధ్యక్షులు ముద్దేపాకకృష్ణ మాదిగ,ముడుగుల రామచంద్రు మాదిగ, మోత్కూర్ మండల కన్వీనర్ కూరెళ్ళ సైదులు మాదిగ,మండల కార్యదర్శి పల్లె నవీన్ మాదిగ,ఎం ఎస్ ఎఫ్ మోటకొండూరు మండల ఇంచార్జ్ కొల్లూరి మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 17**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం ముందస్తు రంజాన్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పాఠశాల చిన్నారులు తమ మిత్రులకు ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు ఖర్జూరాలు,పండ్లు, సేమియాలు అందించి తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటారు. మతసామరస్యానికి ప్రతీకగా పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులు రంజాన్ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచమంతటా మతసామరస్యాన్ని చాటుతూ రంజాన్ వేడుకలను నిర్వహించి తోటి మానవుల పట్ల తమ ఆదరాభిమానాలను ప్రదర్శించే పండుగ రంజాన్ పర్వదినం అని పేర్కొన్నారు. కఠోర ఉపవాసాన్ని ఆచరించి చివరి రోజు ఈద్–ఉల్–ఫితర్ పర్వదినాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. రంజాన్ మాసంలోనే పవిత్ర ఖురాన్ మత గ్రంథం దివి నుంచి భూమికి చేరిన పవిత్ర మాసం అని తెలియజేశారు. ఓర్పు,సహనం, త్యాగనిరతి,పరోపకారం,దానధర్మ భావనలు రంజాన్ పర్వదినం మనకి అందరికీ సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# రంజాన్ తోఫా కిట్లను అందిస్తున్న భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 17**

మంగళవారం, ఖమ్మం జిల్లా, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని ముస్లిం సోదర సోదరిమనులకు రాష్ట్ర ప్రభుత్వం, రంజాన్ పర్వదినం సందర్భంగా అందిస్తున్న తోఫా కిట్లు 30 వ వార్డు వరంగల్ క్రాస్ రోడ్ లోని మదర్ థెరిసా కాలనీ లో పలు కుటుంబాలకి వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి కిట్లను అందిస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గణపారపు మధు, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.






# పసివాడి ప్రాణం కాపాడిన యశోద ఆసుపత్రి వైద్య బృందం

చిన్నపిల్లల తలకు దెబ్బ తగిలితే లైట్ గా తీసుకోవద్దు

యశోద హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొల్లా

**శంషాబాద్. మార్చ్ 17. నేషనలిస్ట్ వాయిస్.**

చిన్న వయసులో ఉన్న పిల్లలకు తలకు దెబ్బలు తగిలితే ఏమవుతుందిలే అని లైట్ గ తీసుకోవద్దని యశోద ఆసుపత్రి ( మలక్ పేట్) సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొల్లా సూచించారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో గాని ఇతర ప్రదేశాలలో కానీ చిన్నపిల్లలు ఆడుకుంటూ మెట్ల పైనుండి లేదా మామూలుగా కింద పడిపోయి తలకు దెబ్బలు తగిలిన సమయంలో ఏమి కాలేదు కదా అని అజాగ్రత్తగా వ్యవహరించకుండా వెంటనే సంబంధిత వైద్యులకు చూయించాలని డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. ఇటీవల శంషాబాద్ ప్రాంతానికి చెందిన 12 సంవత్సరాల వయసు ఉన్న ఓ బాలుడు పాఠశాలలో మెట్ల మీద నుండి జారిపడి తలకు తీవ్ర గాయం తగలడంతో సమయానికి న్యూరో సర్జికల్ జోక్యంతో న్యూరో క్రిటికల్ కేర్ ద్వారా వైద్య బృందం ఆ బాలుడిని కాపాడగలిగిందని తెలిపారు. క్రింద పడిన సమయంలో నోట్లో నుండి కానీ ముక్కు చెవిలో నుండి రక్తం కారితే వెంటనే ఆసుపత్రిలో సంప్రదించాలని సూచించారు. లేదంటే ఆ గాయం తీవ్రమై ప్రాణానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఎముకలు విరగడం మెదడుకు గాయం కావడం మెదడు నలిగి పోవడం వల్ల చిన్నారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంటుందని సూచించారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే ఆసుపత్రిలో సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలా యశోద హాస్పిటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ కార్పొరేట్ రిలేషన్ అధికారి శ్రీనివాస్ చిదుర పాల్గొన్నారు.




# వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026 కార్యక్రమంలో పాల్గొన్న.. ప్రజా ప్రతినిధులు

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 17, పినపాక ప్రతినిధి.**

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని,విద్యార్థులకు నిర్వహించిన "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ – 2026 కాంపిటేషన్ కార్యక్రమంలో పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించి అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేసిన సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,5వ వార్డు సభ్యులు కోలపిన్ని మానస,4వ వార్డు సభ్యులు ఉకే కృష్ణవేణి, అలాగే ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గార్లు మరియు వారి సిబ్బంది, అలాగే జిల్లా చీజజ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు...




# నల్గొండ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత

**నేషనలిస్ట్ వాయిస్‌ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో మార్చి 17**

ఉమ్మడి నల్లగొండ జిల్లా మంగళవారం నల్గొండ జిల్లా డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన నల్గొండ జిల్లా మర్రిగూడెం మండలం కొట్టాల గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్.నల్గొండ నుండి మునుగోడు కొట్టాల గ్రామ పంచాయతీ మీదుగా మాల్ హైదరాబాద్ వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరారు.




# పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం

పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన


తక్షణ స్పందనతో రంగంలోకి దిగిన మంత్రి

రెవెన్యూ,ఫారెస్ట్ మరియు ఇరిగేషన్ శాఖల సమన్వయంతో

అడ్డంకుల నివారణకు ఆదేశాలు

యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసిన మంత్రి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి**



పెనుబల్లి మండలం లోని పులిగుండాల ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయన్న రైతుల ఆవేదనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన మంత్రి, ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి సుమారు 1000 ఎకరాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మంత్రి తుమ్మల ప్రాజెక్టు పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటి విడుదలలో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను గుర్తించి, రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల సమన్వయంతో వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ.ఎఫ్.ఓ సిద్ధార్థతో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సాగునీటి విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని, రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తూ, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి విడుదలను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పరిస్థితి అత్యవసరంగా ఉన్నందున ఫీల్డ్ స్థాయిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల పంటలను ఎండిపోకుండా కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రతి రైతుకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పులిగుండాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు ప్రాణాధారం లభించనుందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు వేగంగా స్పందించి నీటి విడుదల ప్రక్రియను ప్రారంభిస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

## వృద్ధాప్యం కారణంగా కంటిచూపు పోయిన నిరుపేద అనాధ వృద్ధురాలుకు సొంత ఖర్చులతో కంటి ఆపరేషన్ చేయించి కంటిచూపు ప్రసాదించి, మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 17**

ఖమ్మం నగరంలో సెయింట్ మేరీస్ వృద్ధుల ఆశ్రమం లో నివసిస్తున్న నిరుపేద అనాధ వృద్ధురాలైన మంగా కృష్ణకుమారి కి "వాసన్ ఐ కేర్ హాస్పిటల్" లో నిపుణులైన వైద్యులచే ఉచితంగా అన్ని రకాల పరీక్షలు మరియు సొంత ఖర్చులతో"కంటి ఆపరేషన్" చేయించి, ఉచితంగా లికళ్ళజోళ్ళు, మందులు మరియు ఐ డ్రాప్స్ అందజేసి, మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్. ఇటీవలే పల్లా కిరణ్ నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో ఈ వృద్ధురాలు వైద్య పరీక్షలు చేసుకొనగా వెంటనే డాక్టర్లు కంటి ఆపరేషన్ చేయించుకోవాలని సూచించగా నా అంటూ ఎవరూ లేని అభాగ్యురాలు పల్లా కిరణ్ ను సంప్రదించగా మానవతా దృక్పథంతో స్పందించి, ఆపరేషన్ చేయించిన పల్లా కిరణ్. గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు పల్లా కిరణ్. ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద



విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న పల్లా కిరణ్

# కార్చిచ్చు నివారణపై అటవీశాఖ ప్రత్యేక దృష్టి


## - అటవీ సిబ్బందితో ప్రత్యేక ప్రణాళిక
## - ఎవరైనా అడవికి నిప్పు పెడితే జైలుకే -బీట్ ఆఫీసర్ రమేష్

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 17, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మొండికుంట పెద్దగుట్టపై కార్చిచ్చు అంటుకొని అడవిలో మంటలు ఏర్పడడంతో వెంటనే స్పందించి బీట్ ఆఫీసర్ రమేష్ మరియు ఇరవైండి సెక్షన్ ఆఫీసర్లు కొంతమంది సిబ్బంది అతి కష్టం మీద ఫైర్ బ్లోయర్లతో పెద్దగుట్ట అడవిలోని మంటలను అదుపులోకి తెచ్చారు ఈ నేపథ్యంలో బీట్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ అడవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువశాతం మానవ తప్పిదాలే కార్చిచ్చుకు కారణంగా అని . అడవుల గుండా రహదారుల వెంబడి వెళ్లేవారు పశువుల కాపారులు బీడీలు, సిగరెట్లను నిర్లక్ష్యంగా పడేయడంతో ఎండుటాకులకు నిప్పంటుకొని మంటలు వ్యాపిస్తున్నాయి అని తెలిపారు ఫారెస్టు అధికారుల అనుమతి లేకుండా ఎవరైనా అడవుల్లోకి వెళ్తే కేసులు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటాశీ అని తెలిపారు.







# జ్ఞాపకార్థం సందర్భంగా అన్నదానం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 17**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ ఆంధ్ర క్రిస్టియన్ తీలోజికల్ కాలేజీ ట్యాంక్ బంద్ రోడ్ గాంధీ నగర్ హైదరాబాద్ రేవ్. ప్రోఫ్ . పాలేటి అలెగ్జాండర్ మొదటి జ్ఞాపకార్థం సందర్భంగా వారి సతీమణి నోయకుమారి వారి కుటుంబ సభ్యుల సహకారంతో మంగళవారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి భోజన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అలెగ్జాండర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి









# ఆశ వర్కర్లకు సరైన వేతనం నిర్ణయించాలి - సిఐటియు


## ఆశ వర్కర్లకు నిర్ణయించాలని ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 17**

యాదాద్రి భువనగిరి జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ రాష్ట్ర బడ్జెట్లో బడ్జెట్ కేటాయించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ,పనిచేస్తున్న ఏళ్ల తరబడిగా పట్టణాల్లో గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ పెట్టండి నిర్ణయించకుండా చాకిరి చేయించుకుంటున్నదని బడ్జెట్లో రాష్ట్ర బడ్జెట్లో ఆశ వర్కర్లకు బడ్జెట్ కేటాయించి ఫిక్స్ నిర్ణయించి వేతనాలు పెంచాలని నిర్వహించాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆశ వర్కర్లకు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన నేటికీ అమలు చేయలేదని వెంటనే ఎప్పటికైనా వెంటనే బడ్జెట్ కేటాయించి నిర్ణయించాలని తగ్గించాలని ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని సౌకర్యం కల్పించాలని అధికారులను ఆపాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ,అంగన్వాడీ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర్ల వెంకటమ్మ, కసగోని లలిత,నాయకులు నాయకులు జ్యోతి,సంతోష, సుజాత, జమున, అరుణ, ధనలక్ష్మి,సైదమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కి రాజీనామా చేసిన ఓంకారం



**నేషనలిస్ట్ వాయిస్చండూరు మండలం మార్చి 17**

నల్గొండ జిల్లా చండూరు మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి కొరిమి ఓంకారం రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ప్రకటనలో నా యొక్క వ్యక్తిగత కారణాల చేత మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని,రాజీనామా పత్రాన్ని

# దళితుల జోలికొస్తే - ఊరుకోం - ఉరికిస్తాం.

## బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 17**

దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటిపై దాడి దారుణం"ఎంపీ బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ డిమాండ్"ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తికి చెందిన దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటిపై జరిగిన అవమానకర ఘటన పై రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు సమాధానం చెప్పాలని బర్రె జహంగీర్ దళిత సంఘాల సీనియర్ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మనువాద మతోన్మాద దిష్టిబొమ్మను దహనం చేసి నిరాశన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు మందుల సామేల్ దళిత వర్గానికి చెందిన ప్రజాప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలోనే 52 వేల మెజార్టీతో గెలిచిన, ఆయన ఇంటిపై జరిగిన అవమానకర ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బీజేపీ నాయకులు మతతత్వా,మనువాద,వర్గ విభేదాలను రెచ్చగొట్టి దళిత నాయకత్వాన్ని బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత, ఆదివాసులను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మాట్లాడితే,భారత రాజ్యాంగాన్ని గౌరవించి అన్ని వర్గాలను సమాన సముచిత స్థాయిలో గౌరవించే గౌరవప్రదమైన భారత హోంశాఖ సహాయ మాత్యులు గా ఉన్న బండి సంజయ్ మందుల శామ్యూల్ గాంధీభవన్ లో జరిగిన సంఘటనపై బ్రాహ్మణులు కొందరు వక్రీకరించిన మాటలు తప్పుగా భావిస్తే క్షమాపణ మీడియా ద్వారా తెలియజేసిన బండి సంజయ్ దళిత మంత్రులు, శాసనసభ్యుల పట్ల అగౌర పదజాలంతో కించపరిచే మాటలతో మాట్లాడిన కేంద్ర మంత్రి దళిత ఎమ్మెల్యే ఇంటిపై కోడిగుడ్లు,టమాటాలతో దాడి చేయించడం సిగ్గుచేటు విషయమని అత్యంత నీచమైన చర్య అని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కు సంబంధించిన వ్యక్తులే ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బాధ్యత వహించాలని,దాడికి పాల్పడిన వారిని పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో బీజేపీ నాయకులు చేసే ఇలాంటి దాడులు తెలంగాణలో సహించబోమని హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బీజేపీ రాష్ట్ర నాయకులు స్పష్టత ఇవ్వాలని కోరారు. దళిత నాయకుల ఇంటి పై అనవసర దాడులు చేయడం తగదని హెచ్చరించారు. పొత్నక్ ప్రమోద్ కుమార్ పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పాల్గొని తీవ్రంగా ఖండించారు,బండారు రవివర్ధన్,పిట్టల బాలరాజు,ఇటుకల దేవేందర్,దుబ్బ రామకృష్ణ,నాగారం శంకర్, పిట్టల బాలరాజు,బండారు శివ శంకర్,నిలుగొండ శివశంకర్,సుక్క స్వామి,బర్రె కరుణాకర్,డాకురి ప్రకాష్, గ్యాస్ చిన్న,మోతె మనోహర్,గోపే బాబు, బుశపక శివతేజ,దేవరకొండ మహేష్,బుచ్చాల స్వామి,దర్గాయి దేవేందర్,చిలువేరు రమేష్,నల్ల కృష్ణ,ఇటుకల మహేందర్,భూషపాక మల్లేష్,భూషపాక మనీష్,భూషపాక నాగేందర్,కొండాపురం గణేష్,ఉప్పల శాంతి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో అంగరంగ వైభవంగా 56వ వార్షికోత్సవం

## ముఖ్య అతిథి గా సర్పంచ్ మందా నాగరాజు

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 17, పినపాక ప్రతినిధి.**

భూర్గంపాడు మండలం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 56వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ మంద నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాల లో నాణ్యమైన విద్యను అందిస్తారని, విద్యతో పాటుగా సంప్రదాయాలను నేర్పుతూ మంచి జీవన శైలిని అందిస్తారని, ఇంత చిన్న వయసులో పిల్లలు చాలా చక్కని ప్రదర్శన చేసారని, పిల్లల కళా నపుణ్యం చూసిన తర్వాత నా మనసు కు ప్రశాంతతను ఇచ్చిందని, ఇకముందు నేను ఈ పాఠశాల కు వస్తూ ఉంటాను, పాఠశాల కు కావలసిన ఎటువంటి సహాయం అయిన చేస్తాను అని అన్నారు. విశిష్ట అతిథులు గా యన్ సి హెచ్. కృష్ణమాచార్యులు, చింతకింది కృష్ణమూర్తి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, వై వెంకటేశ్వర్లు, ఎలగల కామేశ్వరరావు, బిజ్జం అశోక రెడ్డి, పాఠశాల కార్యదర్శి పొదిల పుల్లయ్య, కోశాధికారి పొదిలా హిమవంతు, విభాగ కార్యదర్శి పిల్లి రాజేశ్వరరావు, వాసవి క్లబ్ ప్రవీణ్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజా శ్రీనివాస్, ప్రధాన ఆచార్య రెడ్డి నాగమల్లిశ్వరి, ఆచార్య బృందం, విద్యార్థి విద్యార్థులు, పోషకులు, హితేషకులు, ప్రబంధ కారిని సభ్యులు అందరూ పాల్గొన్నారు.





# మాసాబ్ ట్యాంక్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల సీరియస్

## విజయనగర్ కాలనీలో అక్రమంగా నిర్మించిన షాపుల సీజింగ్

**హైదరాబాద్,మసాబ్ ట్యాంక్: నేషనలిస్ట్ వాయిస్**

జిహెచ్ఎంసి మాసాబ్ ట్యాంక్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మించిన షాపులను సీజ్ చేశారు. మంగళవారం టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్రమంగా నిర్మాణం చేసిన షాపులకు సీల్ వేశారు. విజయనగర్ కాలనీ ప్రధాన రహదారి లో కింగ్ చాట్ బండార్ వద్ద అక్రమంగా షాపులు నిర్మించారు. స్థలం తమదని ఒకరు..మరొకరు ఏకంగా ఆ స్థలంలో నిర్మాణాలు చేయటంతో ఇద్దరి మధ్య గొడవ ఫిర్యాధుల నేపథ్యంలో జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన షాపులను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. ఇక ముందు అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే సీరియస్ చర్యలు వుంటాయని అధికారులు హెచ్చరించారు. ఈ సీజింగ్ ప్రక్రియ లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్, సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ కార్యకర్తలపై దాడికి నిరసనగా పట్టణం బంద్ ప్రశాంతం

డిజిపి కి ఫిర్యాదు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

పోలీసులు కేసును పక్కదారి పట్టిస్తున్నారు

"పేకాట" గొడవగా చిత్రీకరణ చేస్తున్నారని ఆరోపణ

కాంగ్రెస్ కార్యకర్తలకు పోలీస్ స్టేషన్ లు అతిథి గృహాలుగా మారాయి

కాంగ్రెస్ నాయకులు దాడులను ప్రోత్సహిస్తున్నారు

ఘటన వెనుక సూత్రధారుల పేర్లు బయట పెట్టాలి

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

బిజెపి పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు:గంగిడి మనోహర్ రెడ్డి ఆరోపణ.

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం మార్చి 17**

నల్గొండ జిల్లా చండూరు పట్టణంలో ఆదివారం జరిగిన దాడికి నిరసన గా మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో చండూరు పట్టణ బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ వ్యాపార సముదాయాలను బంద్ చేయించడం జరిగింది. అనంతరం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అటువంటి నాయకులే లక్ష్యంగా చేసుకొని దాడులు చేశారని. ఏ దాడులు ముందస్తు ప్రణాళికతో జరిగినవేనని,ఇది కేవలం గొడవ మాత్రమే కాదు,బీజేపీ కార్యకర్తలను హత్య చేసేందుకు జరిగిన కుట్ర అని, జిల్లాలో రక్షణ వ్యవస్థ కుంటు పడిందని బీజేపీ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై జరిగిన దాడి హేయమైనదని,ఘటనలో బిజెపి కార్యకర్తలకు తీవ్ర గాయాలు కావడం జరిగింది అని ఈ ఘటనకు నిరసనగా చండూరులో నిర్వహించిన బంద్ విజయవంతమైందని వారు పేర్కొన్నారు.బంద్ ప్రభావంతో దుకాణాలు, వ్యాపార సముదాయాలు మూతపడ్డాయి.నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాయపడ్డ వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.దాడిలో ఆరుగురు కార్యకర్తలకు తలలు పగిలి,ముక్కు,పళ్ళు రాలిపోయాయని,ఒకరి చేయి విరిగిందని ఆయన వివరించారు.బాధితులు వాంతులు చేసుకుంటున్నా, పోలీసులు సరైన నివేదికలు ఇవ్వకుండా కేసును పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థ పూర్తిగా కాంగ్రెస్ నాయకుల చేతుల్లో కీలుబొమ్మగా మారిందని వారు విమర్శించారు.ఈ దాడిని కేవలం 'పేకాట గొడవ'గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని,307 సెక్షన్ (హత్యా యత్నం) కింద కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.నిందితులను అరెస్టు చేసి మరుసటి రోజే విడిచిపెట్టడం చూస్తుంటే పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ కార్యకర్తలకు 'అతిథి గృహాలు'గా మారాయని ఎద్దేవా చేశారు.మంత్రులు హెలికాప్టర్లలో విహారయాత్రలు చేస్తూ పాలనను గాలికి వదిలేశారని అన్నారు.కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి చేయడం చేతకాదు,కేవలం దాడులు ప్రోత్సహించడం మాత్రమే తెలుసు అని విమర్శించారు.దాడిలో గుర్తించిన 16 మంది



నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్, చండూరులో కోడి బ్రదర్స్ గొడవలను ప్రోత్సహిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించాడు.ఈ ఘటన వెనుక ఉన్న సూత్రధారులను బయట పెట్టాలన్నారు.డిజిపి కి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇప్పటికే ఫిర్యాదు చేశామని,న్యాయం జరగకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించి పట్టణమంతా గస్తీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వీరేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు,కోమటి వీరేశం,వంగూరు రాఖి,ఎర్రెడ్ల శ్రీనివాస్ రెడ్డి,సోమ నరసింహ,నకిరకంటి లింగస్వామి,మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,బోడ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి,అన్నెపర్తి యాదగిరి, కోమటి ఓంకారం,రావిరాల శ్రీను,పిన్నింటి నరేందర్ రెడ్డి,పేర్ల గణేష్,బోడ శివ,మన్నెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మాన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు మరియు మున్సిపల్ వర్కర్ల కు దుస్తులు పంపిణీ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పగడాల నాగరాజు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 17**

రంజాన్ ఉపవాస పర్వదినం సందర్భంగా 21వ డివిజన్‌లో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు మరియు మున్సిపల్ వర్కర్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అలాగే మదర్సా మజిద్ లకి ఇఫ్తార్ కొరకు ఆర్థిక సహాయం కూడా అందిచడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు , కార్పొరేటర్ మక్బుల్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా దుస్తులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందించడంతో పాటు "షాదీ ముబారక్" పథకం ద్వారా పేద కుటుంబాల బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించిందని పేర్కొన్నారు. మసీదుల నిర్మాణం, అభివృద్ధికి నిధులు కేటాయించడం, ఇమామ్‌లు మరియు ముయజ్జిన్‌లకు గౌరవ వేతనాలు పెంచి ఇవ్వడం ద్వారా మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటు స్పష్టమైందని చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని వివరించారు.అలాగే ఉర్దూ భాష అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, హజ్ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్వయం ఉపాధి కోసం రుణాలు, సబ్సిడీలు అందించడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టి మైనారిటీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడిందని తెలిపారు.అంతేకాకుండా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ తమ సొంత ఖర్చులతో ప్రతి మసీదు పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్లను పంపిణీ చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షకీనా , డా"ఖిజర్, యూత్ నాయకులు వెంకట్, మహిళా విభాగం లక్ష్మి, సల్మా, రహిమా, ఫాతిమా, రెహనా తదితరులు పాల్గొన్నారు.



## చండూరు దాడి ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

పోలీసుల తీరుపై అడ్వకేట్ వినోద్ హిందుస్థానీ ఆగ్రహం

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు/ హైదరాబాద్ మార్చి 17**



నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో ఈ నెల 15వ తేదీన బీజేపీ కార్యకర్తలపై జరిగిన హత్యా యత్నం,ఆపై పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి)లో ఫిర్యాదు నమోదైంది. బాధితుల తరపున అడ్వొకేట్ వినోద్ హిందుస్థానీ ఈ ఫిర్యాదును దాఖలు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన కమిషన్, డైరీ నంబర్ 5728/ ఇన్/2026ను కేటాయించింది. మార్చి 15 వ తేదీ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కస్తాల ఎక్స్ రోడ్ వద్ద దోటి శివ సహా మరో ఎనిమిది మందిపై అసాంఘిక శక్తులు ముందస్తు పథకం ప్రకారం హత్యా యత్నానికి పాల్పడ్డాయి.ఈ దాడిలో కార్యకర్తలు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. ఘటన జరిగి 48 గంటలు గడుస్తున్నా స్థానిక పోలీసులు ఇప్పటికీ నిందితులను అదుపులోకి తీసుకో పోవడం వెనకున్న ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు,హత్యాయత్నం జరిగితే చిన్న సెక్షన్లు నమోదు చేయడం వెనకున్న కారణం తెలపాలని డిమాండ్ చేశారు

**పోలీసుల వైఫల్యంపై ధ్వజం**

పోలీసుల నిర్లక్ష్యాన్ని వినోద్ హిందుస్థానీ తన ఫిర్యాదులో తీవ్రంగా తప్పుబట్టారు.దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు అడ్డుకోకపోగా, బాధితులకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు.అంతేకాకుండా, చండూరు సీఐ ఆదిరెడ్డి బాధితులను ఆదుకోవాల్సింది పోయి,వారిపైనే ఎదురు కేసులు (కౌంటర్ కేసులు) పెడతామంటూ బెదిరింపులకు దిగడం మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని ఆయన ధ్వజమెత్తారు.

**ఫిర్యాదులోని ప్రధానాంశాలు**

తీవ్రమైన గాయాలైనప్పటికీ నిందితులను అదుపులోకి తీసుకోకపోవడం పోలీసుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.బాధితుల హక్కుల రక్షణనిందితులకు కొమ్ముకాస్తున్న పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.బెదిరింపులపై విచారణ సీఐ ఆదిరెడ్డి బాధితుల కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేయడంపై స్వతంత్ర విచారణ జరపాలని కమిషన్‌ను అభ్యర్థించారు.బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని,దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు బాధితుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని వినోద్ హిందుస్థానీ డిమాండ్ చేశారు.రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాసే ఏ అధికారిని వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు.

## వృద్ధుల, దివ్యాంగుల ఆశ్రమంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

వసతి, భోజనం, మౌలిక సదుపాయాలపై ఆరా

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కిసాన్ నగర్ లోని ప్రభుత్వ వృద్ధుల, దివ్యాంగుల ఆశ్రమాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వృద్ధుల నివాస గదులను, వంటగది, తాగునీటి వసతి, టాయిలెట్స్ పరిశీలించారు. గీజర్, శుద్ధ జల యంత్రాల పనితీరును పరిశీలించారు. అనంతరం వృద్ధులు, దివ్యాంగులతో ముచ్చటించారు. భోజనం ఎలా ఉంటుందని, రుచిగా వండుతున్నారా అని, వసతిలో ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి ట్రై సైకిల్ మరమ్మతులు చేయించాలని, చేతి కర్రలు అందజేయాలని కలెక్టర్ దివ్యాంగుల శాఖ అధికారులను ఆదేశించారు. ఆశ్రమంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, మరమ్మతులు చేయించి పెయింటింగ్ వేయించాలని తెలిపారు. వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ ఉండాలని అన్నారు. డైట్ మెనూ కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సూపరింటెండెంట్ నర్మద, వార్డెన్ రాధిక ఉన్నారు.



## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్**




కరీంనగర్ బార్ అసోసియేషన్ 2026-2027 సం . కాను ఈ నెల 26 న జరిగే ఎన్నికల నేపద్యం లో సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల జాబితా ను మంగళవారం ఎన్నికల అధికారి ముత్తోజు రామ కృష్ణ చారి ప్రకటించారు. అధ్యక్ష పదవికి కొండల్ రెడ్డి ఈ, లక్ష్మన్ జి, సజన్ కుమార్ పి, ఉపాధ్యక్ష పదవికి (జనరల్) భూం రెడ్డి యస్, శ్రీధర్ రావు యస్ , శివ కుమార్ బి, సయ్యద్ సాబిర్, ఉపాధ్యక్ష పదవికి ( మహిళ) గీతా రాణి జే, తిరుమల దేవి యం, ప్రధాన కార్యదర్శి పదవికి అరుణ్ కుమార్ కె, చంద్ర మౌళి కె , కిరణ్ కుమార్ సి హెచ్, తిరుపతి కె, జాయింట్ సెక్రటరీ ( జనరల్) పదవికి దేవ కిషన్ యస్, శ్రీనివాస్ పి, కోశాధికారి పదవికి మల్లా రెడ్డి యమ్, ప్రభాకర్ యస్, రవీందర్ యం, శ్రీధర్ కె, స్వామి బి , లైబ్రరీ సెక్రటరీ పదవికి మొహ్మద్ కబీరుద్దీన్, మునీష్ యు, రాజేశ్ బి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి హరీశ్ కుమార్ కె, శ్రీకాంత్ బి, సీనియర్ ఈ సి మెంబర్ 30 ఏండ్ల సీనియారిట్ పదవికి మదన్ బాబు యం , ప్రభాకర్ రావు పి, సీనియర్ ఈ సి 20 ఏండ్ల సీనియారిట్ పదవికి ఇద్దరు, సీనియర్ ఈ సి 10 ఏండ్ల సీనియారిట్ మహిళ పదవికి ఇద్దరు, జూనియర్ ఈ సి ( జనరల్) పదవికి ఎనిమిది మంది, జూనియర్ ఈ సి ( మహిళ) పదవికి ఐదుగురు పోటీ చేస్తున్నట్లు, జాయింట్ సెక్రటరీ ( మహిళ) పదవి అనురాధ యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామ కృష్ణ చారి తెలిపారు.

## ప్రజల దాహం తీర్చడానికి కృషి చేస్తున్న సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 17**

మంగళవారం గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వాటర్ పైపులైను రిపేరు చేపించినారు, ఈ కార్యక్రమంలో గ్రామర్ సెక్రెటరీ పీ. అనురాధ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## ఉగాది పర్వదిన వేడుకల కోసం ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము

వేడుకలకు హాజరుకానున్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్.

సాయంత్రం దేవాలయానికి రానున్న హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతిల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది (తెలుగు నూతన సంవత్సరం) వేడుకల కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో ఉగాది మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గురువారం తెల్లవారుజామున 4:30 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకపూజ, విశేష అలంకరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి ఆలయంలో ఉగాది పచ్చడిని అమ్మవారికి నివేదించి భక్తులకు ప్రసాదంగా అందించడానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అలాగే వేద పండితుల ఆధ్వర్యంలో కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగ వివరములు, రాశి ఫలాలు తదితర విశేషాలను తెలుసుకోవడానికి పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని గురువారం రోజున సాయంత్రం 6 గంటలకు ఆలయంలో నిర్వహించనున్నారు. పంచాంగ శ్రవణ కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామితో పాటు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. శ్రీ మహాశక్తి ఆలయంలో ఉగాది వేడుకలు ఎంతో వైభవంగా ఆధ్యాత్మికత శోభతో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తుండడంతో దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటున్న దృశ్య, తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. దేవాలయం వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ఉగాది పర్వదిన వేడుకలకు భక్తులు, హిందూ బంధువులు తరలివచ్చి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.



# కాంపెల్లి మల్లమ్మ జ్ఞాపకార్థం సాయి భోజన్

- గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం
- ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం
- బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**జన్నారం 17 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

మంచిర్యాల జిల్లా పరిధిలోని బెల్లంపల్లి లో కాంపెల్లి మల్లమ్మ జ్ఞాపకార్థంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంపల్లి మల్లమ్మ కుటుంబీకులు ఆప్త మిత్రులు నల్ల శ్రీనివాస్, దుర్గం మారుతి, కొంక శ్రీనివాస్, జక్కం తిరుపతి, ల ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి,దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, రాజేశ్వరి జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతరాజుల తిరుపతి, వెంకటేష్, దాగం తిరుపతి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.





## ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడ

- తాహసిల్దార్ కు మండలబీజేపీ అధ్యక్షులు మధుసుధన్ రావు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పణ

**జన్నారం మార్చి 17నేషనలిస్ట్ వాయిస్**

గతఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శిస్తూ మంగళవారంభారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో జన్నారం మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడిచినప్పటికీ పేద ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని మండిపడ్డారు. ముఖ్యంగా రైతు భరోసా, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్థిక సాయం,నిరుద్యోగ భృతి వంటి కీలకమైన వాగ్దానాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన లబ్ధిదారులందరికీ ఆరు గ్యారెంటీలను వర్తింపజేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల,జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సింగరేణిలో నల్లబ్యాడ్జీలతో నిరసన

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం మిర్యాల రంగయ్య

అధికారులకు వినతి పత్రం అందించిన గుర్తింపు సంఘం

కార్యాచరణ వాల్ పోస్టర్ విడుదల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 17.**

కొత్తగూడెం: సింగరేణిలో కార్మిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో కార్పొరేట్ ఏరియాలోని అన్ని డిపార్ట్మెంట్లలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందన్నారు. సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపిచ్చినట్లు చెప్పారు. కొన్ని సమస్యలనువ యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించినప్పటికీ ఇంత వరకు వాటి అమలుకు సర్క్యులర్ జారీ చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రధానంగా మారుపేర్లు, విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్ పై ఇన్కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు. యాజమాన్యం సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. భవిష్యత్ కార్యచరణపై వాల్పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 18 నుండి 30 వరకు గోలేటి నుండి కొత్తగూడెం వరకు బస్ జాతా ప్రారంభం అవుతుందని, 30న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను, ఏప్రిల్లో ' జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపనిచ్చారు. జరగబోయే ఆందోళన కార్యక్రమాల్లో కార్మికులు అంధిక సంఖ్యలో పాల్గొని సంస్థ మనుగడ కోసశీ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్ సహాయ కార్యదర్శి రాము, పిట్ కార్యదర్శులు నరేష్, సుధీర్, అనంత లక్ష్మీ, సూర్యప్రభ, జీవి రమేష్, శ్యాం, శ్రీనివాస్, నాయకులు ప్రశాంత్, నాగయ్య, సరిత, ప్రవీణ్, వేమనాచారి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ గ్రామాల్లో బీటీ రోడ్లు పనులు ప్రారంభించాలని ఐటిడిఏ డి.ఈ ని కలిసిన సామ రూపేష్ రెడ్డి

**జన్నారం 17 మార్చి( నేషనలిస్ట్ వాయిస్)**

ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో గల ఆదివాసి గ్రామాల్లో ఐటిడిఏ ద్వారా మంజూరైన బిటి రోడ్లు సమయం దగ్గర పడుతున్నప్పటికీ పనులు ఇంతవరకుమొదలు పెట్టలేదని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డిమంగళవారం ఐటిడిఏ డి.ఈ సతీష్ ను కలిసి వివరించారు.టెండర్లు కూడ పూర్తి అయ్యాయని అన్నారు.కానీ కాంట్రాక్టర్లు రోడ్డు పనులు మొదలు పెట్టకపోవడంతో అక్కడున్న ఆదివాసి ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయనకు వివరించారు. భవానిగూడ నుండి పూసంగూడ,కరోనీ నుండి హస్నాపూర్,గణేష్ పూర్ నుండి రాయ్ పూర్,బాది నుండి బెల్సరిగూడ,వాడగూడ,బేల నుండి మోహన్ రావుగూడ వరకు బిటి రోడ్లకు టెండర్లు పూర్తి అయిన పనులు చేపట్టడంలేదన్నారు.కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి త్వరలో ఆ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగాఆయన సానుకూలంగా స్పందించి వెంటనే ప్రారంభించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట సదల్ పూర్ గ్రామ సర్పంచ్ మార్సుకోల మంగేష్,తదితరులు ఉన్నారు.



## పశువులలోకృత్రిమ గర్భధారణతో నాణ్యమైన సంతతిని పొందవచ్చు

**జన్నారం 17 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

పశువులలో కృత్రిమ గర్భధారణతో నాణ్యమైన మేలు జాతి పశు సంతతిని పొందవచ్చు అని, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్, గుగ్లావత్ సంగీత రవి నాయక్, ఉప సర్పంచ్ వేముల నాగేష్, గోపాలమిత్ర జిల్లా సూపర్వైజర్ ఆకు తోట రవి లు అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఉచిత పశుగర్భకోశ నివారణ శిబిరాన్ని , ఏర్పాటు చేశారు. గ్రామంలోని దాదాపు అన్ని పశువులకు గేదెలకు, కాలికుంట నివారణ టీకాలు వేశారు. చూడి అయ్యే పశువులకు ఇంజక్షన్లు వేశారు. కానీ వాటికి మందులు గోలీలను అందించారు. వేసవిలో పశువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వేసవి నుంచి పశువులను రక్షించుకోవడానికి వాటిని నీడలో కట్టివేయాలన్నారు. సమయాలకూలంగా నీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర గాజర్ల రాజన్న, సాగర్, తాళ్లపల్లి రాజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.





## ఉచిత మంచినీటి సరఫరా కోసం ఒక రోజు దీక్ష చేపట్టిన: కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి

**బొల్లారం / నేషనలిస్ట్ వాయిస్:**

కాలుష్య ప్రాంతమైన బొల్లారంలో ఉచితంగా మంచినీటి సరఫరా చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఒకరోజు దీక్షను మంగళవారం పాత పంచాయతీ కార్యాలయం ఎదుట చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య బారిన పడి, భూగర్భ జలాలు సైతం కాలుష్య కారకాలుగా మారాయని, కాలుష్య ప్రభావం ప్రాంతాలలో ఉచితంగా తాగునీటిని అందించాలని సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చిందని దాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి హాజరై నిమ్మకాయ నీరు అందచేసి ఒకరోజు దీక్షను విరమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి, శ్రీకాంత్ చారి,సమ్మయ్య, శివ, దిలీప్ కుమార్,అరుణ్, కిషోర్ చారి, విష్ణు చారి, లక్ష్మీదేవి, సంతోష్, యశ్వంత్, సురేష్, ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి అఖిల్ కుమార్, మోహిత్,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## రైతులకు ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయ సాగు ఫార్మర్ కిట్లు పంపిణి

**నెక్కొండ 17 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు, జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం కింద వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ సాగు కోసం రెడ్లవాడ, వెంకట్ నాయక్ తండా గ్రామాలు ఎంపిక చేయబడ్డాయి. ఎంపిక చేయబడిన రెడ్లవాడ, వెంకట నాయక్ తండ గ్రామాల రైతులకు నెక్కొండ మార్కెట్ లోని రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, వెంకట్ నాయక్ తండ గ్రామ సర్పంచ్ మాలు చేతుల మీదుగా రైతులకు ఫార్మర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ శాఖ అధికారి రాజీవ్, రాజేష్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.







## నేతకాని సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**జన్నారం 17 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

మంచిర్యాల జిల్లా పరిధిలో గల జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో విషాదశీచోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జునుగురు ఊషయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ,మంగళవారం ఉదయం తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలుఅలుముకున్నాయి.ఊషయ్య మరణ వార్త తెలుసుకున్న కామన్ పల్లి నేతకాని సంఘం సభ్యులు వెంటనేస్పందించారు. బాధిత కుటుంబాన్నిపరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో సంఘం తరపున 5,000 రూపాయల ఆర్థికసహాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో సంఘం నాయకులు తుంగూరి గోపాల్, గడ్డి జగన్,జునుగురువెంకటేష్,జునుగురు లచ్చన్న, జునుగురు రాజన్న,పసుల పోషన్న, దుర్గం రాజయ్య,జునుగురుబాణయ్య,పసుల రాయలింగు సభ్యులు పాల్గొని,ఊషయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న తమ తోటి సభ్యుని కుటుంబానికి అండగా నిలిచిన నేతకాని సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.





# చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా

## ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్

ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు. ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాన్..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు. పవన్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రీశ్రీ పద్యానికి ప్యాంట్ షర్ట్ వేసి స్వాగ్ అనే ఒక ఆయువు పోస్తే అదే పవన్‌కల్యాణ్. అవతల వ్యక్తిని గౌరవించే పద్ధతి, ఒక మాట ఇస్తే దానిపై నిలబడేతత్వం. సినిమాలో సహజంగా కనిపించడం కోసం ఆయన పడే కష్టం అన్ని ఆయన గొప్పతనానికి నిదర్శనం. చిన్న డైలాగ్ కోసం కూడా రిహార్సల్స్ చేస్తారు. టైం తీసుకొని బాగా వచ్చేవరకూ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటారు అని ప్రశంసించారు.

# విడుదలకు ముందే దురంధర్ కలెక్షన్లు

బాక్సాఫీస్ వద్ద మరోసారి కలెక్షన్ల వర్షం సృష్టించేందుకు 'ధురంధర్ 2' సిద్ధమవుతోంది. రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డులు కొల్లగొడుతోంది. 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం, కేవలం అడ్వాన్స్ సేల్స్ ద్వారానే వంద కోట్ల క్లబ్‌లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. పెయిడ్ ప్రివ్యూల్లోనే కోట్లు వసూలుచేస్తోంది. ఈ కలెక్షన్లు చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' ప్రభంజనం ఏ స్థాయిలో ఉండనుందో తెలుస్తోంది. భారీ అంచనాల మధ్య ఉగాదికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రివ్యూలు ఉండనున్నాయి. దీంతో దీని టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడైనట్లు తెలుస్తోంది.

# ప్రభాస్ .. ఫౌజీ దసరాకు పక్కా

## శరవేగంగా సాగుతున్న షూటింగ్



ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.



# వ్యక్తిగత జీవితాలపై కెమెరాల కన్ను

## ముంబై నుంచి చెన్నైకి పాకిన జాడ్యం

## విజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ

విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను అని ఖుష్బూ అన్నారు. ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. 'ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?' అని పేర్కొన్నారు.



# గాడ్ ఫాదర్ దర్శకుడితో పవన్ మూవీ అంటూ ప్రచారం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే, మరోవైపు సినిమాలను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఆయన కొత్త ప్రాజెక్టుల గురించి ఏదో ఒక వార్త హల్చల్ చేస్తూనే ఉంది. తాజాగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో దర్శకుడు మోహన్ రాజా, పవన్ కళ్యాణ్ కాంబినేషన్‌లో ఒక భారీ సినిమా రాబోతుందంటూ వినిపించిన వార్తలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. పవర్ స్టార్‌తో సినిమా గురించి ఎలాంటి ప్రతిపాదనలు లేవని స్పష్టమైంది. పవన్ నెక్ట్స్ లైనప్‌లో ఉన్న సినిమాల్లో ఓజీ సీక్వెల్ లేదా ప్రీక్వెల్‌తో పాటు హరిహర వీరమల్లు పార్ట్ 2 కూడా ఉంది. అలాగే.. సురేందర్ రెడ్డితో ఓ సినిమా చేయబోతున్నారు. నెక్ట్స్ పవన్ నుంచి ఇమ్మీడియేట్‌గా సెట్స్ పైకి వెళ్లనున్న సినిమా సురేందర్ రెడ్డిదే. ఓజీ, వీరమల్లు సీక్వెల్స్ ఎప్పుడు ఉంటాయనే విషయంలో మాత్రం క్లారిటీ లేదు. ప్రస్తుతానికైతే.. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656